మత్తులో భవిష్యత్ చిత్తు కాకూడదు

డీఎస్పీ రాఘవులు యువతకు పిలుపు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మత్తు పదార్థాలకు బానిసలై నేటి యువత వారి భవిష్యత్తులను చిత్తు చేసుకోకూడదని చీపురుపల్లి డిఎస్పి ఎస్ రాఘవులు కోరారు. శనివారం నాడు చీపురుపల్లి శ్రీనివాస జూనియర్ కళాశాలలో జరిగిన అవగాహన సదసకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారక ద్రవ్యాలు, మత్తు పదార్థాలు వంటి వాటికి యువత దూరంగా ఉండాలని చదువు పైన ఏకాగ్రతను పెంచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని స్టూడెంట్స్కు పిలుపునిచ్చారు. కళాశాలలో ఇటీవల నిర్వహించిన వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఈ సందర్భంగా ఆయన ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ చట్టాల పట్ల ప్రతి ఒక్క విద్యార్థి అవగాహన పెంచుకోవాలన్నారు. నేరాలకు పాల్పడితే భవిష్యత్తులో ఎన్నో ఇబ్బందులకు గురికావాల్సి ఉంటుందని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. రహదారి భద్రత, సైబర్ క్రైమ్ వంటి నేరాలు పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ప్రత్యేకించి బెట్టింగ్ యాప్స్ ద్వారా యువత చెడు మార్గం వైపు ప్రయాణం చేయకూడదన్నారు. తల్లిదండ్రులు ఎంతో నమ్మకంతో తమపై పెట్టుకున్న ఆశలను విద్యార్థులు నెరవేర్చవలసిన బాధ్యత ఉందన్నారు. గంజాయి వంటి మారకద్రవ్యాలు వాడిన, అమ్మ చూపిన, నిల్వ ఉంచిన ప్రతి ఒక్కరూ నేరస్తులు అవుతారని ఈ సందర్భంగా హెచ్చరించారు. చట్ట పరిధిలో పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి సహకరించాలని ఆయన కోరారు..ఈ కార్యక్రమం లో సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శంకరావు, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎల్. దామోదరావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఏ డి ఎం ఎస్.ప్రసాద్, మానవీయత స్వచ్ఛంద సంస్థ గోవింద రాజులు, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆసియన్ యూత్ పారా గేమ్స్-2025 కు ప్రేమ్‌చంద్

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : దుబాయ్ వేదికగా ఈనెల 7 నుండి 14 వరకు జరుగబోయే ఆసియన్ యూత్ పారా గేమ్స్‌కు విజయనగరంజిల్లాకు చెందిన పొట్నూరు ప్రేమ్‌చంద్ ఎంపిక కావడం జిల్లాకు దక్కిన అరుదైన అవకాశమని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె.దయానంద్ హర్షం వ్యక్తం చేసారు. శనివారం ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లకు ఒకసారి జరిగే ఈ యూత్ పారా గేమ్స్, ఆసియన్ గేమ్స్ తో సమానమని అన్నారు. ఈ యూత్ ఆసియన్ గేమ్స్ కు ఆంధ్రప్రదేశ్ నుండి 8 మంది ఎంపిక కాగా అందులో మన జిల్లాకు చెందిన ప్రేమ్ చంద్ ఉండటం గర్వకారణమని అన్నారు. ప్రేమ్ చంద్ ఎంపిక పట్ల కలెక్టర్ రాం సుందర రెడ్డి, జాయింట్ కలెక్టర్ సేతు మాధవన్, జిల్లా క్రీడాధికారి ఎస్. వెంకటేశ్వరరావు లు అభినందనలు తెలియజేసారని, దుబాయిలో జరిగే ఛాంపియన్ షిప్ లోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరచి జిల్లా, రాష్ట్ర పేరును అంతర్జాతీయ స్థాయిలో మారుమోగేలా చేయాలనీ అకాంక్షించారు.

అవగాహన ద్వారానే ప్రాణాలు కాపాడుకోగలం

సిపిఆర్ విధానంపై అవగాహనలో ఐఎస్‌సిసిఎం జిల్లా కన్వీనర్ డా. రామారావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : హార్ట్ ఎటాక్ పేరుతో జరుగుతున్నా మరణాలను నివారించేందుకు ప్రతి ఒకరు సి పి అర్ పై అవగాహన కలిగి ఉండాలని ,తద్వారా ప్రాణాలు నిలబెట్టివారిని మవుతామని ఐ.ఎస్.సి.సి.ఎం. కన్వీనర్ డా పి.ఎస్.వి. రామారావు అన్నారు. శనివారం నగరంలో ఐ ఎస్ ఎస్ సి సి ఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా విజయనగరం లో స్థానిక సన్ స్కూల్, ఎమ్మార్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రధానంగా ఇటీవల కన్నడ హీరో పునీత్ రాజ్ కుమార్ వంటి ఎంతోమంది సెలబ్రిటీలు,నాయకులు చనిపోవడం జరిగిందన్నారు. హార్ట్ ఎటాక్ వచ్చిన వెంటనే మనం గుండెను రెండు చేతులతో ఎట్లా పట్టుకొని ఎన్ని సార్లు ఒత్తిడి చేయడం వంటివి మానవ శరీర భాగాలు ఆధారంగ చేసి చూపించారు. విద్యార్థి స్తాయి నుంచి అవగాహన పెరగాలనే ఉద్దేశ్యంతో దేశ వ్యాప్తంగా ఈ సి పి ఆర్ విధానంపై అవగాహన కల్పించడంజరుగుతుందన్నారు.అనంతరం గుండె నొప్పి వచ్చి మనిషి కుప్పకూలిపోతే వారిని ఏ విధంగా రక్షించవచును అనేది ప్రాక్టికల్ గా మనిషి శరీర భాగంపై ఆచరించి చేసి చూపించారు. దీనిపై విద్యార్థులు తెలుసుకోవడంతో పాటు ,తల్లి తండ్రులు లో అవగాహన కల్పించాలని,విద్యార్థులు దీనిపై అవగాహన కలిగి ఉండటం ద్వారా మన ముందు ఇటువంటి ఘటనలు ఎవరికైనా జరిగితే ఆసుపత్రికి తీసుకెళ్లే లోపు వారి ప్రాణాలు కాపాడేందుకు అధిక శాతం అవకాశం ఉంటుందని అన్నారు.అత్వసర సిపిఆర్ ఎలా చేసుకోవాలి అనేది అందరూ అవగాహన కలిగి ఉండటం ద్వారా మనిషి ప్రాణాలు కాపడంలో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో. ఐ .ఎస్ .సి .సి. ఎం సభ్యులు, వైద్యులు నచిన్ గుప్తా,అశుతోష్ భరద్వాజ్, సునీల్ కుమార్ గార్గ్, ప్రగ్యాన్ కుమార్ రౌత్రి, అరీఫ్ పాషా డిల్లీ నుంచి, సూర్యప్రకాశ్ విజయనగరం నుంచి, తక్కెళ్లపాటి లక్ష్మీ, ఎం.రవిక ృష?,ఎం. శ్వేత విశాఖపట్నం నుంచి వచ్చిన వైద్యులు అవగాహన కల్పించే కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ప్రజా సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక లో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడుతూ ఎక్కువ శాతం ఇళ్ల స్థలాలు, గృహ నిర్మాణ అనుమతులు, రేషన్ కార్డులు, పింఛన్లు వంటి అంశాలకు సంబంధించిన అర్జీలు మొత్తం 60 అర్జీలు రావడంతో వెంటనే సంబంధిత అధికారులతో చర్చించి తక్షణం పరిష్కార చర్యలు చేపట్టారు. తక్షణమే అక్కడికక్కడే పరిష్కార దిశగా ప్రజా సమస్యలను సాంకేతిక ఆర్థిక పరంగా పరిశీలించి వేగంగా పరిష్కరించేందుకు శక్తివంతం లేకుండా పనిచేస్తానని ప్రజలకు ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. మండలంలోని రంగరాయపురం వద్ద విశాఖ అరకు రోడ్డు మధ్యలో వాహనాలు ఢీకొని ప్రమాదాలు సంభవించి మాన ప్రాణహాని నష్టం జరుగుతుండటం వలన ఆర్ అండ్ బి అధికారులు తాత్కాలిక ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేకి మాజీ జడ్పిటిసి సభ్యులు, మండలపార్టీ అధ్యక్షులు కర్రెడ్ల ఈశ్వరరావు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో సంబంధిత శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయడంతో నివారణ చర్యలు వెంటనే చేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యేకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ అప్పారావు, రాష్ట్ర గవర్నర్ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లా రామకృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ మరోతు రామారావు, ఏఎంసీ డైరెక్టర్ పట్టా శ్రీను, కాసాపేట సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, ఎంఈఓ కూర్మారావు, ఎలక్ట్రికల్ ఏఈ వెంకట సత్యరావు, అగ్రికల్చర్ ఏవో హరికృష్ణ ఎలక్షన్ డ్యూటీ పాల్గొన్నారు.

సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర -నెల్లిమర్ల/ విజయనగరం టౌన్ : నవభారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు శనివారం కొండ గుంప గ్రామంలో సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనగారిన వర్గాల కోసం అనునిత్యం అంబేద్కర్ పరితపించారని కొనియాడారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన రాసిన రాజ్యాంగానికి ప్రతి ఒక్కరు గౌరవించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలిపల్లి సూరి ,ఎడ్ల పైడినాయుడు, ఎం ఆదినారాయణ ,బి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు అగ్నివీర్ కు ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : సత్య డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు భారత సైన్యంలో అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్ కు ఎ 11 మంది విద్యార్థులు ఎంపికయ్యారు ఈ సందర్భంగా వీరిని కళాశాలలో అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ సి సి ఆఫీసర్లు కెప్టెన్ ఎం సత్య వేణి, లెఫ్టినెంట్ ఎం ఉదయ్ కిరణ్ ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి సూరప నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. అగ్నివీర్ నియామక ప్రక్రియలో పట్టుదల, క్రమశిక్షణ, శారీరక దారుఢ్యం ప్రదర్శించి విజయాన్ని సాధించిన విద్యార్థులు కాలేజీకి గర్వకారణమని పేర్కొన్నారు. కళాశాల సంచాలకులు శశి భూషణ రావు మాట్లాడుతూ అగ్నివీర్ కు ఎంపిక కావడం కేవలం ఒక ఉద్యోగం కాదని ఇది దేశసేవకు అమోఘ అవకాశం అన్నారు. మా కాలేజ్ విద్యార్థులు ఈ స్థాయిని చేరడం మా సంస్థకు గొప్ప గౌరవమని. మీలో ప్రతిఒక్కరూ క్రమశిక్షణ, ధైర్యం, సేవాభావం కలిగి ఉన్నారన్నారు. ఎంపికైన వీరికి మరెన్నో అవకాశాలకు మార్గం చూపుతుందన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అగ్నివీర్ ఎంపిక ప్రక్రియలో మా విద్యార్థులు ప్రతిభ చూపడం మా కళాశాలకు కు గర్వకారణమని మీరు సాధించిన ఈ విజయం భవిష్యత్తులో మరింత ఎత్తులకు తీసుకెళ్తుందన్నారు. ..

నైతిక విలువలతో కూడిన విద్య పై ప్రత్యేక శ్రద్ధ సారించండి : ఎస్ఐ రమేష్

విశాలాంధ్ర-బొబ్బిలి: నైతిక విలువలతో కూడిన విద్యపై విద్యార్థిని విద్యార్థులంతా దృష్టి సారించాలని, జీవితాలను చిత్తు చేస్తున్న గంజాయి మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు జోలికి వెళ్లి జీవితాలను నాశనం చేసుకోవద్దని పట్టణ ఎస్ఐ ఆర్ రమేష్ పిలుపునిచ్చారు. మండలం పారాది గ్రామం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గంజాయి మాదకద్రవ్యాలు పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పట్టణ ఎస్సై ఆర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులంతా ఉన్నత విద్యపై దృష్టి సారించి వివిధ పోటీ పరీక్షల్లో మంచి ఉద్యోగాలు సంపాదించి కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. పదవ తరగతి పరీక్షా ఫలితాలు లో గత సంవత్సరం కంటే అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఐదు వేల రూపాయలు ప్రోత్సాహక బహుమతి అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని కోరారు.

లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దీప్‌చంద్

విశాలాంధ్ర -డెంకాడ: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డెంకాడ నందు శనివారం బాల బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మానసిక ఆరోగ్య జిల్లా నోడల్ అధికారి డాక్టర్ దీప్ చంద్ మాట్లాడుతూ సమాజంలో బాల బాలికలపై లైంగిక వేధింపులు జరగకుండా అవగాహన పెంచుకోవాలని కోరారు అలాగే లైంగిక వేధింపుల వలన పడే మానసిక ప్రభావాన్ని గుర్తించి వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక డెంకాడ, మోపాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు. ఎం.శివరామకృష్ణ. శరణ్య, సైక్రియాటిక్ నర్స్ పి. మంగ, ఉపాధ్యాయులు, పీహెచ్సీ సిబ్బంది, హాస్టల్ వార్డెన్లు, పోలీస్ అధికారులు, సిహెచ్ఓ లు, ఆశా కార్యకర్తలు మరియు అంగన్వాడి వర్కర్లు లకు అవగాహన కల్పించారు.

రాష్ట్రస్థాయి అబాకస్ పోటీలకు సాయి గౌతమి విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర -గజపతినగరం: విజయనగరంలో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అబాక స్ పోటీల్లో విజు లైజేషన్ భాగంలో ఈ. మధు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు గజపతినగరం మండలం మధుపాడ వద్దగల సాయి గౌతమిపాఠశాల ప్రిన్సిపల్ ఎస్ఎస్ నాయుడు శనివారం పత్రిక ముఖంగా తెలిపారు. అలాగే జిల్లా స్థాయి పోటీల్లో జి. గౌతమ్ మరియు బి. వినయ్ తృతీయ స్థానం సాధించడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

నాటికలే ప్రజాసమస్యలకి పరిష్కరాలు : ఎమ్మెల్యే అదితి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల సమస్యలకు సరైన పరిష్కరం నాటికల ద్వారా ప్రజల హృదయాలకు చేరుతుందని విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు అన్నారు. డాక్టర్ పీవీజీ రాజు కళావేధిక,హెల్పింగ్ హ్యాండ్స్ ఇఙాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి 7 నుండి 8 వరకూ గురజాడ లైబ్రరీ ఓపెన్ ఆడిటోరియం లో గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్(తెలంగాణ) వారు ప్రదర్శించే అమ్మచెక్కిన బొమ్మ నాటికను కళాకారులు,కలాభిమానులు,ప్రజలు పాల్గొని విజయవంతం చెయ్యాలని ఆమె కోరారు, కళావేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ ప్రముఖ రంగస్థల నటులు, దర్శకుడు గోవాడ వెంకట్ దర్శకత్వంలో వివిధ రాష్ట్రాల్లో అద్భుత ప్రజాదరణ పొందుతున్న అమ్మచెక్కిన బొమ్మ నాటికను దానిలోని అంశాన్ని విస్తృతంగా యువతీ, యువకులకు తెలియచెప్పాలని ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చెయ్యడం జరిగిందని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని, సమయానికి ప్రదర్శన ప్రారంభించడానికి ఏర్పాట్లు చేశామని భీశెట్టి తెలిపారు. ఎమ్మెల్యే ని కలిసినవారిలో శ్రీ విజయదుర్గ విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు దవడ కొండబాబు,దవడ ప్రవంతి,మాతృభూమి సేవాసంఘం ఇప్పలవలస గోపి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాల వేదిక 'మెగా జాబ్ మేళా' ఎమ్మెల్యే

మెగా జాబ్ మేళా కు భారీస్పందన

35 బహుళ కంపెనీలకు 663 మంది యువత ఎంపిక

విశాలాంధ్ర-రాజాం: రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రాజాం జీఎంఆర్ ఐటీ లో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజాం నియోజకవర్గం లో నిరుద్యోగ యువత కు ఇదో అదుతమైన అవకాశం అని అన్నారు. నిరుద్యోగ యువతకు లబ్ధి చేకూర్చేందుకు, 35కి పైగా ఎంతో గుర్తింపు పొందిన వివిధ పరిశ్రమల సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు.గతంలో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 400 మంది యువత ఉద్యోగ అవకాశాలు పొందారన్నారు.నేడు నిర్వహించిన మెగా జాబ్ మేళా లో నిరుద్యోగ యువతీ యువకులు 1568 మంది హాజరు అయ్యారని, 663మంది యువత 35 బహుళ కంపెనీలకు ఎంపిక అయినట్లు జిల్లా నైపుణ్య అధికారి ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్లేస్ మెంట్ ఆఫీసర్. భాస్కర్, ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ వహీద్, రాజాం ఐటీఐ ప్రిన్సిపాల్ బి.భాస్కరరావు, జి ఎం ఆర్ ఐటి ప్రిన్సిపాల్ సి ఎల్ వి ఆర్ ఎస్ వి ప్రసాద్, అన్నం నాయుడు, నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు,కిమిడి అశోక్ కుమార్,దుప్పల పూడి శ్రీను, దూబ ధర్మారావు,లచ్చుభుక్త క ృష?మూర్తి, జయరాం, కోటగిరి నారాయణరావు, శ్రీను, సమతం శ్రీను, ముగడ శ్రీను,లచ్చుభుక్త కృష్ణమూర్తి, వంగా వెంకటరావు,మరిపి జగన్మోహన్, మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించి గిరిజన గ్రామాలకు న్యాయం చేయండి ఎంపీడీవో కి వినతి

విశాలాంధ్ర- శృంగ వరపుకోట (రూరల్): బొడ్డవాడ పంచాయతీలో గల గ్రామాల రోడ్డు సౌకర్యమునకు అనుమతు లు వచ్చిన ఇంతవరకు నిర్మాణాలు జరగలేదు రోడ్డు యాక్షన్ ప్లాన్ లో ఉన్నట్లుగా కాకుండా మరో దిశగా వేయటం వలన బొడ్డపాడు గాదిలోవ గోనబాడు చిట్టంపాడు చిలకపాడు గ్రామాలకు రోడ్ సౌకర్యం లేకుండా పోతుంది అందువల్ల గిరిజనులకు ఉపయోగకరంగా ఉండేలా రోడ్డు నిర్మించి గిరిజన గ్రామాలకు న్యాయం చేయాలని సిపిఐ,బికేఎంయు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ గ్రామాలను సందర్శించిన సీపీఐ నియోజకవర్గ సెక్రటరీ కండి పల్లి భీముడు మరియు వ్యవసాయ కార్మిక సంఘం సెక్రటరీ అప్పారావు గిరిజనులతో కలిసి ఎంపీడీవో కి వినతి పత్రం అందించారు ఈ సందరరేగా ఆయన మాటాడుతూ దీనిపై పరిశీలన చేసి పది రోజుల్లోగా విషయాన్ని తెలియజేస్తా అన్నారు.

నిర్లక్ష్యం వలనే అగ్నిప్రమాదాలు...

విశాలాంధ్ర-శృంగవరపుకోట : నిర్లక్ష్యం వలెనే అగ్ని ప్రమాదాలు జరుగుతాయని స్టేషన్ ఫైర్ ఆఫీసర్ షేక్ మదీనా అన్నారు జాతీయ సేవా పథకం ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్ కేశవరావు అధ్యక్షతన, ఎన్ ఎస్ ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందరరేగా ఫైర్ ఆఫీసర్ మదీనా మాట్లాడుతూ. ఫైర్ సేఫ్టీ ౨ అగ్నిప్రమాదాల నుండి రక్షణ. అగ్నిప్రమాదం ఎప్పుడు జరుగుతుందో మనం ముందుగా ఊహించలేం. కానీ అవగాహన, జాగ్రత్త, సరికొత్త పరికరాలు సిద్ధంగా ఉండటం వలన మనం అనేక ప్రాణాలను, ఆస్తులను కాపాడుకోవచ్చునని అన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాలు తలెత్తినప్పుడు తీసుకోవాల్సిన ప్రాథమిక జాగ్రత్తల గురించి మాక్ ఫైర్ సేఫ్టీ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైట్కస్ ప్రిన్సిపాల్ వాసుదేవరావు, డా.సుదీర్, డా.శ్రీలక్ష్మి, శ్రీనివాసరావు, డా.సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

గురుదేవ ట్రస్ట్ ను సందర్శించిన కలెక్టర్..

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

విశాలాంధ్ర-కొత్తవలస: కొత్తవలస మండలంలోని మంగళపాలెంలో ఉన్న శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా దివ్యాంగుల అభ్యున్నతి కోసం ట్రస్ట్ చైర్మన్ జగదీష్ అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. ప్రపంచ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందరరేగా జిల్లా కలెక్టర్ శనివారం ట్రస్ట్ ను, డాక్టర్ విజయశ్రీ ఉప్పలపాటి మెమోరియల్ క్యాన్సర్ ఆసుపత్రిని సందర్శించారు. ట్రస్టు అందిస్తున్న వైద్య సేవలు, సేవా కార్యక్రమాలు, ఇతర కార్యకలాపాలను పరిశీలించారు. ఈ సందరరేగా దివ్యాంగులకు కృత్రిమ అవయవాలను కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ట్రస్టు వ్యవస్థాపకులు రాపర్తి జగదీష్‌బాబు ముందుగా మాట్లాడుతూ... 26ఏళ్ల నుంచి ట్రస్టు ద్వారా అందిస్తున్న వివిధ సేవలు, కార్యకలాపాలను, స్థాపనకు దారితీసిన పరిస్థితులను వివరించారు. ఇప్పటివరకు సుమారు 2లక్షల40 వేలమందికి కృత్రిమ కాళ్లు, చేతులను అందజేయడం జరిగిందని చెప్పారు. దివ్యాంగులకు, పేదలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. ఈ పర్యటనలో కొత్తవలస ఇన్‌ఛార్జి తాహసీల్దార్ పి.సునీత, జనసేన నాయకులు గొరపల్లి రవికుమార్, టీడిపి నాయకులు కోరుబిల్లి ఉపేంద్ర, ట్రస్ట్ వైస్ చైర్మన్ ఫణీంద్ర, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారిగా శారదా దేవి

విశాలాంధ్ర-జామి: మండల ప్రత్యేక అధికారిగా డ్వామా పిడి ఎస్. శారదాదేవిని నియమించారు. ఈ మేరకు మండల కేంద్రానికి జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు మండల ప్రత్యేక అధికారిగా జిల్లా పర్యాటక శాఖ అధికారి కుమారస్వామి బాధ్యతలు నిర్వహించారు. ఆయన సొంత శాఖకు వెళ్లిపోవడంతో మండల ప్రత్యేక అధికారిగా శారదా దేవిని నియమించారు. ప్రస్తుతం శారదా దేవి సంతకవిటి మండల ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సోమవారం నుంచి ఆమె మండలంలో పర్యటించనున్నట్లు తెలుస్తోంది.

సొంత నిధులతో ఆసుపత్రి ఆవరణ పరిశుభ్రం

దాత ఔదార్యంపై ప్రజల హర్షం

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రమైన జామి లో ఉన్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు ఇబ్బందికరంగా మారిన పరిసరాలను ఓ దాత ఔదార్యంతో శుభ్రం చేయడం జరిగింది. స్థానిక పిహెచ్సిలో మందులు మాత్రం పుష్కలంగా ఉన్నాయి.. కానీ రోగులకు అవసరమైన సౌకర్యాలను మాత్రం కల్పించలేకపోతున్నారు. దీంతోపాటు ఆసుపత్రి పరిసరాలన్నీ చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలతో నిండిపోవడంతో రోగులు అటువైపు వచ్చేందుకే భయపడుతున్నారు. రోగులు పడుతున్న ఇబ్బందులను ఆసుపత్రి పరిస్థితులను తెలుసుకున్న జామికి చెందిన బండారు చిన్నబాబు కుమార్తె వేణు మాధురి తక్షణమే స్పందించారు. ఆసుపత్రిలోని భవనాలు చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించి అన్ని ప్రాంతాలలో క్రషర్ బుగ్గి ని వేయించి ఆహ్లాదకరంగా తయారు చేయించారు ఆసుపత్రి వైద్యాధికారిని డాక్టర్ స్వరాజ్యలక్ష్మి ఆవరణకు సంబంధించిన పనులను స్వయంగా పర్యవేక్షించారు.ఆసుపత్రి అభివృద్ధికి బండారు చిన్నబాబు, ఆమె కుమార్తె వేణు మాధురి చేసిన సహాయాన్ని తెలుసుకున్న గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

పరిశ్రమలకు త్వరగా అనుమతులు

కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

6 కొత్త యూనిట్ల ప్రగతిపై డిఐఈపిసిలో సమీక్ష

విశాలాంధ్ర -విజయనగరం: జిల్లాలో పరిశ్రమల స్థాపనకు వచ్చే ధరఖాస్తులకు వీలైనంత వేగంగా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. గడువు పూర్తయ్యేవరకు వేచి చూడకుండా, వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిశీలించి, అనుమతించాలని సూచించారు. అలాగే ఏ శాఖవద్ద ధరఖాస్తు పెండింగ్ ఉన్నా, ఆ శాఖతో మాట్లాడి అనుమతి మంజూరు చేసేవిధంగా చూడాలని పరిశ్రమల శాఖను ఆదేశించారు. జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ (డిఐఈపిసి) సమావేశం కలెక్టరేట్‌లో శనివారం జరిగింది. గత సమావేశంలో తీసుకున్న నిర?యాలు, సింగిల్ డెస్క్ విధానం, ఇన్సెంటివ్ మంజూరు, పిఎంఈజిపి కార్యక్రమం, ఏపిఐఐసికి సంబంధించిన అంశాలు, కొత్త యూనిట్ల ఏర్పాటు, ర్యాంపు తదితర కార్యక్రమాలపై సమీక్షించారు. జిల్లాలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే వారికి జిల్లా యంత్రాంగం తరపున అన్నివిధాలా సంపూర? సహకారం అందించి, వీలైనంత వేగంగా స్థాపించే విధంగా కృషి చేయాలని ఆదేశించారు. కొత్తగా ఏర్పాటు కానున్న 6 పరిశ్రమల గురించి సమీక్షిస్తూ, వాటికి అవసరమైన సహకారాన్ని అందించాలని ఆయా శాఖలకు సూచించారు. శారదా మెటల్స్ అండ్ అల్లాయిస్ విస్తరణ, కొత్తవలస ఇన్‌ఫ్రా ఇండస్ట్రియల్ పార్క్, సోలిడ్ ఆర్గానిక్ ఆగ్రోఫరమ్, సూపర్ స్మెల్టర్స్ లిమిటెడ్, సత్య బయోఫ్యూయల్, మా మహామాయ ఇండస్ట్రీస్ మొదలగు వాటిలో కొన్ని విస్తరణకు ప్రతిపాదించగా మరికొన్ని కొత్తగా ఏర్పాటు కానున్నాయి. వీటి ప్రగతిపై కలెక్టర్ సమీక్షించారు. అలాగే ర్యాంపు కార్యక్రమంలో భాగంగా యువతకు చైతన్యం కల్గించి, పరిశ్రలమ స్థాపనకు ముందుకు వచ్చేవిధంగా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పరిశ్రమలశాఖ డిడి ఎంవి కరుణాకర్, ఏపిఐఐసి జెడ్ఎం మురళీమోహన్, పొల్యూషన్ ఇంజనీర్ సరిత, అగ్నిమాపక అధికారి రాంప్రకాష్, నాబార్డ్ డిడిఎం నాగార్జున, ఏపిఈపిడిసిఎల్ ఎస్ఈ ఎం.లక్ష్మణరావు, మున్సిపల్ కమిషనర్ నల్లనయ్య, ఇతర శాఖల అధికారులు, వివిధ పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

దళిత ఆదివాసి హక్కుల సాధనకు

సిపిఐ ఆధ్వర్యంలో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ

విశాలాంధ్ర-బొబ్బిలి : నవభారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి. న్యాయ కోవిదుడు, ఆర్థికవేత్త రాజనీతిజ్ఞుడు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు పట్టణం తారకరామ కాలనీ లో డాక్టర్అంబేద్కర్ విగ్రహంకు సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆధ్వర్యంలో ప్రత్యేక పూలమాలవేసి ఘన నివాళులర్పించారు.ఈ సందరరేగా సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ మాట్లాడుతూ మతోన్మాద బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా కార్మిక రైతు ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తు కేంద్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలు ప్రజలు ప్రాథమిక హక్కులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు తీవ్ర విఘాతం కలిగించడమే కాకుండా, రాజ్యాంగ మనుగడకు, దేశ సమగ్రతకు ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను అణగారిన వర్గాలకు అందించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని. ఇప్పటికి దళిత మైనారిటీ గిరిజనులపై హత్యలు, అత్యాచారాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం వలన అణ గారిన వర్గాలపై దాడులు మరింత ఎక్కువ అయ్యాయని. బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడానికి ప్రధానమంత్రి మోడీ, హెూం మంత్రి అమిత్ షా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అడవుల్లో ఉన్న ఆదివాసీలను తరలించి విలువైన ఖనిజ సంపదను సామ్రాజ్యవా దులకు మల్టీ నేషనల్ కంపెనీలకు అప్పగించ దానికి ఆపరేషన్ కగారు పేరుతో ఆదివాసి గిరిజనులను, మావోయిస్టులను బూటకపు ఎన్కౌంటర్లు చేస్తుందని అన్నారు.దేశంపై బాంబుదాడులు చేస్తున్న తీవ్రవాదులను పట్టుకుని వారికి సకల సౌకర్యాలు కల్పిస్తున్న ఎా ల క ు ల ౨ . వ ౨ న భారతదేశపౌరులు అయిన మావోయిస్టులు తుపాకీ వీడి చర్చలకు వస్తామని చెప్పిన అవేవీ పట్టించు కోకుండా అడవుల నుండి గిరిజనులను పూర్తిగా తరిమివేసి అపారమైన ఖనిజ సంపదను దోచుకోవడానికి అర్బన్ నక్సలైట్ పేరుతో అమాయకపు ఆదివాసి గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ హక్కులు దళిత ఆదివాసి గిరిజనులకు హక్కులు కాపాడుకోవడం కోసం ప్రజలందరూ భవిష్యత్తులో జరిగే పోరాటాలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో జరిగే పోరాటంలో పాల్గొని సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న, సిపిఐ పట్టణ కార్యదర్శి మునకాల శ్రీనివాస్. దళిత హక్కుల పోరాట సమితి బొబ్బిలి పట్టణ కార్యదర్శి గొల్లపల్లి తౌడు. సిపిఐ పట్టణ నాయకులు నాయకులు పొడుగు అశోక్. ఫులుసు వెంకట సత్యనారాయణ. పాలూరి కృష్ణ. తదితరులు పాల్గొన్నారు

అబాకస్ వైదిక గణితంలో లక్ష్య విద్యార్థుల ప్రతిభ

రాజాం-విశాలాంధ్ర: విజయనగరంలో శనివారం విశ్వం ఎడ్యుటెక్ స్కూల్ లాబ్స్ వారు నిర్వహించిన జిల్లా స్థాయి అబాకస్ మరియు వైదిక గణిత పోటీల్లో రాజాం లక్ష్య పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. ఈ పోటీలలో రెండవ తరగతి విద్యార్థి నెల్లి నిశాంత్ తృతీయ స్థానం సాధించగా, నాలుగో తరగతి విద్యార్థి గోరు విహాన్ ద్వితీయ స్థానం సాధించి లక్ష స్కూలుకు మరింత గుర్తింపు తెచ్చారు. విద్యార్థులను అభినందించిన లక్ష్య స్కూల్ కరస్పాండెంట్ గుల్లపల్లి వెంకటేష్ మాట్లాడుతూ "పిల్లలు చూపిన ప్రతిభ మా పాఠశాల గౌరవాన్ని మరింతగా పెంచింది. భవిష్యత్తులో జాతీయ స్థాయిలోనూ మెరుగైన ఫలితాలు సాధిస్తారు" అని ఆకాంక్షించారు. ఈ విజయంతో ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

శోక సంద్రంలో కోరపు కొత్తవలస

రహదారి ప్రమాదంలో అయ్యప్ప స్వామి భక్తులు మృతి

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న కుటుంబ సభ్యులు

రామేశ్వరం

విశాలాంధ్ర- దత్తిరాజేరు: ఆ గ్రామంలో ఒక్కసారిగా విషాదచాయిలు అలముకున్నాయి కొద్దిరోజులు ముందు వరకు అయ్యప్ప స్వామి మాల దారణ దీక్ష చేసి అయ్యప్ప స్వామి కొండకి వెళ్లి తిరిగి వస్తుండగా తమిళనాడు రాష్ట్రం రామేశ్వరం జిల్లాలో అనుకోని సంఘటన జరిగి ముగ్గురు అయ్యప్ప స్వామి భక్తులు అక్కడక్కడే మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం మండలంలోని కోరపు కొత్తవలస గ్రామానికి చెందిన ముగ్గురు అయ్యప్ప

స్వామి దీక్ష కారులో శబరిమలై బయలుదేరారు. తిరిగి ప్రయాణంలో రామేశ్వరం రహదారి పక్కన కారు ఆపి నిద్రిస్తుండగా అదే రూట్ లో వేగంగా వస్తున్న లారీ వెనక నుండి ఢీకొట్టడంతో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు. ఒకరు తీవ్ర గాయాలు పాలయ్యారు. క్షతగాత్రులను ప్రభుత్వఆసుపత్రికితరలించారు. కారులో ప్రయాణిస్తున్నవారిలో వంగర రామకృష్ణ (51), మార్పిన అప్పలనాయుడు (33), మరడ రాము (50) అక్కడికక్కడే మృతి చెందారు. వీరితోపాటు గజపతినగరం మండలం మరుపల్లి గ్రామానికి చెందిన బండారు చంద్రరావు (35) అతను కూడా మృతి చెందారు. విషయం తెలుసుకున్న విజయనగరం జిల్లా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు రామేశ్వరం ప్రభుత్వాసుపత్రి సూపరింటెంట్ తో మాట్లాడి క్షతగాత్రులకు దగ్గరుండి జరగాల్సిన కార్యక్రమాలను చేయాలని సూచించారు. గాయాలైన వ్యక్తి రామభద్రపురం మండలం కొండ కేంగువ గ్రామానికి చెందిన వ్యక్తి కి మెరుగైన చికిత్స చేయించాలని కోరారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి గ్రామానికి చేర్చే ఏర్పాట్లను మంత్రి చేపట్టారు.

ఏఎంసి అభివృద్ధికి సహకరించాలి: ఛైర్మన్ చొక్కాకుల

విశాలాంధ్ర - కొత్తవలస: కొత్తవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి సభ్యులంతా సహకరించాలని కమిటీ చైర్మన్ చొక్కాకుల మల్లునాయుడు కోరారు. మార్కెట్ కమిటీ కార్యదర్శి కె.విజయబాబు ఆధ్వర్యంలో శనివారం కొత్తవలసలోని కార్యాలయంలో నిర్వహించిన సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తవలసలో రైతుబజారు ఏర్పాటుకుగానూ స్థలం కొరత ఉందని.. ఈ అంశంలో ఇప్పటికే స్థలం కేటాయించాలని రెవిన్యూ అధికారులను కోరామన్నారు. జెడ్పీ వారపుసంత ప్రాంగణంలోనైనా స్థలం కేటాయించాలని కూడా వినతిపత్రం అందజేశామన్నారు. కొత్తవలస మార్కెట్ కమిటీకి సుదీర్ఘ కాలం ఘనమైన చరిత్ర ఉన్నప్పటికీ నేడు ఆదాయం తగ్గడంతో అభివృద్ధికి నోచుకోలేదని... 3అడుగులు ముందుకు, 6అడుగులు వెనక్కి అన్న చందాన తయారైందని చెప్పారు. కార్యాలయానికి గానూ సొంత భవనం ఏర్పాటుకుగానూ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి చొరవతో స్థలం కేటాయించడం సంతోషదాయకమన్నారు. త్వరలో భవన నిర్మాణానికి చర్యలు చెప్పడతామని వివరించారు. కార్యదర్శి కె.విజయబాబు ముందుగా సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంభందించిన ఆదాయ, వ్యయాలను సభలో చదివి వినిపించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు మాట్లాడుతూ మార్కెట్ కమిటీ అభివృద్ధికి గానూ ఆదాయ మార్గాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మల్లువలస శ్రీను, ఎర్ర వెంకటలక్ష్మి, గేదెల శ్రీనుమ్మ, ఆదారి రమేష్, గనివాడ వెంకటలక్ష్మి, కోటన అర్జున్ రావు, మిడతాన సావిత్రి, పిన్నిటి సుశీల, అక్కివరపు సీతమ్మ, మార్కెట్ కమిటీ సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ కు ఘన నివాళి

విశాలాంధ్ర -గజపతినగరం: గజపతినగరంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అరిసెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో

జాతీయ రహదారి పక్కన గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దామని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు దొగ్గ దేవుడు బాబు, బిజెపి కార్యకర్తలు కే. తౌడు, పొగిరి గౌరీ, పదాధికారులు పాల్గొన్నారు

విజన్ బిల్డింగ్ శిక్షణా ముగింపు కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం: స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న విజన్ బిల్డింగ్ శిక్షణ ముగింపు కార్యక్రమంలో శనివారం డి ఆర్ డి ఏ అదనపు పథక సంచాలకులు కె. సావిత్రి పాల్గొని ఆమె మాట్లాడుతూ నాలుగు రోజులు పాటు నేర్చుకున్న అంశాలు గ్రామాల్లో అమలు చేయాలని అలాగే రాబోయే ఐదు సంవత్సరాలకు ప్రణాళికలు వ్యక్తిగతమైన సంఘం మరియు గ్రామ సంఘాల వారీగా తయారు చేసుకుని దానిని అమలు చేయాలని ఈ విషయమే సంబంధిత గ్రామ సంఘం అధ్యక్షులు మరియు గ్రామ సంఘ సహాయకులు ఆయా గ్రామాల్లో యాక్షన్ ప్లాన్ ప్రకారం సమావేశంలో జరిపించి కొన్ని సంఘములో ఉన్న సభ్యులు అందరికీ అవగాహన కల్పించి వారు వ్యక్తిగత సంఘ మరియు గ్రామ సంఘం అవసరాలు ప్రాధాన్యత క్రమంలో తీసుకొని అమలు చేయుటకు కావలసిన అవకాశంలను చర్చించి వారి జీవనోపాదులు అభివృద్ధి పొందేలా ప్రణాళిక తయారుచేసి అమలు చేయాలని అన్నారు. ముందుగా కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు పి. నారాయణరావు, వి. విశ్వేశ్వరరావు, ఎల్. పద్మ, సీసీలు, వివో లు, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఐక్యవేదిక విన్నపం బీసీ కమిషన్ చీఫ్ సెక్రటరీకి విజ్ఞప్తి

విశాలాంధ్ర- విజయనగరం ఫోర్ట్: జిల్లాలో 80% జనాభా కలిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక నాయకులు బీసీ కమిషన్ చీఫ్ సెక్రటరీకి విన్నపాలు సమర్పించారు. జనగణనతో పాటు కులగణన నిర్వహించి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని, ఇంకా పెండింగ్‌లో ఉన్న బీసీ కార్పొరేషన్లను వెంటనే ప్రకటించాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో బీసీ భవనాలు, స్టడీ సర్కిళ్లు, బీసీ హాస్టళ్లకు కొత్త భవనాలు, నాణ్యమైన సదుపాయాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఖాళీ ఉద్యోగాలను భర్తీ చేసి బీసీలకు అవకాశం ఇవ్వాలని, భూమిలేని బీసీ కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చోడి ఆదినారాయణ, ఇప్పిలి రామారావు, బోరా ఐశ్వర్య యాదవ్, దిమిలి పైడిరాజు, టీవీ దుర్గారావు, ముడిలి నాగభూషణం, కుందేటి పార్వతి, ముక్కాల శ్రీనివాసరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

సచివాలయంను ఆకస్మికంగా సందర్శించిన స్పెషల్ ఆఫీసర్

విశాలాంధ్ర:తెర్లాం: మండలం లో స్పెషల్ ఆఫీసర్ రామారావు, తహసీల్దార్ హేమంత్ కుమార్ పెరుమలి హై స్కూల్ ని శనివారం సందర్శించారు. ఈ సందర్భం గా స్కూల్ పరిసరాలు, పిల్లలకు మధ్యాహ్నం భోజనం పథకం పెడుతున్న ప్రాంతాల్లో అపరిశుభ్రం గా ఉండడం తో అసహనం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో మెరుగు పరచాలని ఇంచార్జి హెచ్ ఎం ని ఆదేశించారు. ఉపాధ్యాయుల వారి అకడమిక్ ప్లానింగ్ కోసం తయారు చేసిన రెజిస్టర్స్ తనిఖీ చేసారు. అలాగే పెరుమాలి సచివాలయం, చీకటిపేట సచివాలయం లను ఆకస్మికం గా సందర్శించారు. ఈ పరిశీలనలో కింద స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

జయితి గ్రామంలోఘనంగా అంబేద్కర్ వర్థంతి కార్యక్రమం

విశాలాంధ్ర:మెంటాడ: మెంటాడ మండలం జయితి గ్రామంలో శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్థంతి ను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వీరు నాయుడు నాయకత్వంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరు నాయుడు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించిందని, ఆయన చూపిన సమానత్వం సామాజిక న్యాయం మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎం.పి.టి.సి దుర్గ, మాజీ ఎం.పి.టి.సి మణిపూరి రామచంద్రుడు, మండల బీజేపీ అధ్యక్షులు మన్నెపురి అప్పలనాయుడు, గ్రామ పంచాయతీ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎక్సైజ్ కార్యాలయంలో అంబేద్కర్ కు నివాళి



రాజాం-విశాలాంధ్ర: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ వర్థంతి సందర్భంగా రాజాం ప్రొబిషన్&ఎక్సైజ్ సీఐ ఆర్. జైభీమ్ మరియు సిబ్బంది ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పగుచ్చాలు అర్పించి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు. సమాన హక్కులు, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ ఆదర్శాలను అనుసరించాలని ప్రతిజ్ఞ చేశారు.

ఎమ్మెల్యే సూచనలతో రోడ్డు ప్రమాద సూచికలు ఏర్పాటు

విశాలాంధ్ర-లక్కవరపుకోట: ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సూచనలు ఆదేశాల మేరకు తక్షణమే స్పందించి మండలంలోని రంగరాయపురం వద్ద విశాఖ అరకు రోడ్డు మధ్యలో ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంభవించి వాహనదారులు మృత్యువాత పడుతున్నారని తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని తమకు ఆదేశాలు వచ్చిన హుటా హుటిన ప్రమాద సూచికలు శనివారం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ సిహెచ్ నవీన్ పడాల్ తెలిపారు. వాహన దారులు వేగనియంతరణ పాటించి శిరస్త్రణం ధరించి సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని ఆ విధంగా హెచ్చరికలు ఉల్లంఘించిన వారిపై కట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు

కొండ తామరపల్లిలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర- గంట్యాడ : విజయనగరం జిల్లా గంట్యాడ మండలం కొండ తామరపల్లి మరియు లక్కిడం గ్రామం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి నవ భారత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి ఏప్రిల్ 14 1891లో మహారాష్ట్ర రత్నగిరి జిల్లా అంబావాడే అనే గ్రామంలో రాంజీ బాలోజీ సత్పాల్ మరియు రమాబాయి నిరుపేద దంపతులకు 14వ మరియు చివరి సంతానంగా జన్మించారుభారత రాజ్యాంగ నిర్మాత సామాజిక ఉద్యమకారుడు, సమసమాజ స్థాపన నిర్మించటంలో అలుపెరగని పోరాట ప్రతిమను కనబరిచిన ఆధునిక భారతదేశ ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈయన మధుమేహ వ్యాధితో బాధపడుతూ 1956 డిసెంబర్ 6వ తేదీన తుది శ్వాస విడిచారు. అని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొండ తామరపల్లి, మాజీ సర్పంచ్ రేగేటి పైడితల్లి మరియు కాలనీ పెద్దలు కాకర కృష్ణ, కోరాడ సన్యాసిరావు, మహిళలు, లక్కిడం గ్రామ సర్పంచ్, వీర్రాజు, సూరి మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సచివాలయం ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరవ్వాలి

మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ

విశాలాంధ్ర-వేపాడ: మండలంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు బల్లంకి, బానాది సచివాలయాలనుశనివారం సందర్శించింది. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, లక్ష్మీనారాయణ, ఎంపీడీఓ సిహెచ్ సూర్యనారాయణ లు కలిసి సచివాలయ కార్యకలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది విధులకు సకాలంలో హాజరై సమయపాలన తప్పనిసరిగా పాటించాలని, ప్రభుత్వ పథకాల అమలులో కీలకమైన సర్వేలను సమయానికి పూర్తి చేయాలని సూచించారుతదుపరి చెత్త నుండి సంపద తయారీ కేంద్రంను పరిశీలించి ప్రతి ఇంటి నుండి తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరణపై పంచాయతీ కార్యదర్శికి ప్రత్యేకంగా ఆదేశాలు జారీ చేశారు. సేకరించిన తడి చెత్తతో వర్మీ కంపోస్ట్ తయారీ చేపట్టి గ్రామాల్లో శుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బానాది గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించిన అధికారులు కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. పనుల నాణ్యత, కార్మికులకు అందుతున్న సౌకర్యాలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భనలో సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి ఎంపీడీవో రామకృష్ణ

విశాలాంధ్ర -బాడంగి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలని ఎంపీడీవో రామకృష్ణ అన్నారు. మండలం పూడ వలస గ్రామంలో నిర్వహించిన డా.బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం లొ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల. వేసి శ్రద్ధాంజలి కట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రత కోసం, సమాజ శ్రేయస్సు కోసం రాజ్యాంగాన్ని రచించారని అన్నారుగా. యువత అభివృద్ధి కోసం ఎన్నో సూచనలు ,ఆశయాలను ఆయన తెలియజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగడ పంచాయతీ కార్యదర్శి సూర్యారావు, సర్పంచ్ గ్రామ ప్రజలకు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలతో యువత ముందుకు

విప్లవం రాజ్యాంగంలోనే ఉందని వక్తలు

విశాలాంధ్ర -వేపాడ :భారత రాజ్యాంగ శిల్పి, ప్రపంచ మేధావి, సమానత్వ విప్లవ దూత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలు ఈ తరం యువతకు దిక్సూచి కావాలన్నారు. వేపాడ, వల్లంపూడి, సోంపురం ప్రాంతాల్లో శనివారం అంబేద్కర్ 69వ వర్ధంతినివిభిన్నసంఘాలుఘనంగానిర్వహించాయి. వేపాడ, వల్లంపూడి, గ్రామాల్లో ఏపీ దళిత కూలి రైతు సంఘం, మాల మహానాడు మండల అధ్యక్షుడు దేబార్కి కిరణ్ ఆధ్వర్యంలో సోంపురంలో జై భీమ్ యూత్, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పలువురు వక్తలు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు సమర్పించి గౌరవ నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభల్లో మాట్లాడుతూ, ఏపీ దళిత కూలి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు, వేపాడ జడ్పీటీసీ సభ్యులు సేనాపతి అప్పారావు, మాజీ సర్పంచ్ గుమ్మడి భారతి తదితరులు మాట్లాడుతూ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే బడుగు బలహీన వర్గాల శ్వాస, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ అనే మూడు దీపాలుసమాజానికివెలుగునిచ్చిందనిపేర్కొన్నారు. రిజర్వేషన్లు, హక్కులు, సమాన అవకాశాలు సాధ్యం కావడంలో అంబేద్కర్ తత్వమే ప్రధాన మార్గదర్శకమని స్పష్టం చేశారు. ఆ మహామనిషి స్ఫూర్తితో సమాజ సేవలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సి.హెచ్. సూర్యనారాయణ, ఎంఈఓ పి.బాల భాస్కరరావు, గ్రామ పెద్దలు నిరుజోగి దాలినాయుడు, మాజీ సర్పంచ్ దేబార్కి అప్పారావు, సేనాపతి గణేష్, రుద్ర వెంకటరావు, గోకాడ సత్యం, శంకర్రావు, నిరుజోగి శ్రీనివాస్, వంటాకు భాస్కరరావు, జై భీమ్ యూత్ సభ్యులు కాటపల్లి రాంప్రసాద్, గుత్తి శ్రీను, మేలిపాక సన్నీబాబు, బోర అప్పారావు, రవి, కే.నరేంద్ర, పొదుగు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర- విజయనగరంఫోర్ట్: కేంద్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ప్రతి ఇంట్లో ఒక్క మహిళా పారిశ్రామికవేత్తగా తయారవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని డీఆర్డీఏ-వెలుగు పథక సంచాలకుడు శ్రీనివాస్ పాణి అన్నారు. శనివారం విజయనగరం మండలంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఏర్పాటు చేసిన జీవనోపాధుల యూనిట్లును ఆయన పరిశీలించారు. ఈ మేరకు విజయనగరం బద్దుకొండపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ అంబ్రాయిడింగ్, బ్యూటిషియన్ యూనిట్లును ఆయన పరిశీలించారు. వాటికి చెందిన వివరాలను యూనిట్ నిర్వాహకులైన రమతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, బ్యాంక్ లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఆయా పథకాల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఆయా పథకాల ద్వారా సుమారు రూ.689 కోట్లు వరకు మహిళలకు అందించామని తెలిపారు. తీసుకున్న డబ్బులు సొంతానికి కాకుండా ఇటువంటి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు ఉపయోగించుకోవాలని తెలిపారు. మహిళలు ముందుకు వస్తే ఎటువంటి పథకాలైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న బ్రిక్స్ యూనిట్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఏపీఎం స్వామి, సిబ్బంది జగన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్నితొలగించిన ప్రణాళిక సిబ్బంది

విశాలాంధ్ర -విజయనగరం : మంజూరైన అనుమతులను అతిక్రమించి చేపడుతున్న అక్రమ నిర్మాణాన్ని ప్రణాళిక సిబ్బంది తొలగించి వేశారు. 8వ డివిజన్ 32వ సచివాలయ పరిధిలో లంక వీధిలో చేపడుతున్న అనధికార నిర్మాణాన్ని సిబ్బంది కూల్చివేశారు. అలాగే నిర్మాణ సామగ్రిని అక్కడి నుంచి తరలించి వేశారు. విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశాలతో ప్రణాళిక అధికారులు, సిబ్బంది గుర్తించిన అక్రమ నిర్మాణాలను, అనధికార కట్టడాలను తొలగించి వేస్తున్నారు. జెసిబి యంత్రాలు సహాయంతో ప్రత్యేక సిబ్బంది అనుమతి లేని నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ అనుమతి లేని అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లోను ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చాలాసార్లు ఈ విషయమై ప్రజలలో అవగాహన కల్పించినప్పటికీ కొందరు ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ఈ తరహా నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ఆయా అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తున్నామన్నారు. ఎటువంటి నిర్మాణాలకైనా ప్రణాళిక అధికారుల అనుమతి తప్పనిసరని చెప్పారు. అదనపు భవన నిర్మాణాలకు కూడా అనుమతులు తీసుకోవాలని చెప్పారు. లేని పక్షంలో ఇబ్బందులు కు గురికావాల్సి వస్తుందని చెప్పారు.

బెల్టు షాపులపై కఠిన చర్యలు

13 మందికి బైండ్ ఓవర్ కేసులు

సి.ఐ జే.జనార్థన్ రావు

విశాలాంధ్ర -మెంటాడ: గజపతినగరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మెంటాడ మండలంలో బెల్టు షాపుల కేసుల్లో ఇంతకుముందు పట్టుబడిన ఎనిమిది మంది వ్యక్తులు, అదనంగా అనుమానిత బెల్టు నిర్వాహకులైన ఐదుగురు వ్యక్తులను మెంటాడ తహసీల్దార్ మరదాన అరుణ కుమారి సమక్షంలో హాజరుపరిచారు. ఈ సందర్భంగా బి.ఎన్.ఎస్.ఎస్ చట్టం 129 సెక్షన్ ప్రకారం 8 మంది నుండీ, 128 సెక్షన్ ప్రకారం 5 మంది నుండీ, మొత్తం 13 మందికి ఒక సంవత్సరం కాలపరిమితి గల రూ లక్ష విలువైన బాండ్లు తీసుకొని బైండ్ ఓవర్ కేసులు నమోదు చేశారు. బెల్టు షాపులు నిర్వహించినా, గ్రామాల్లో వాటి కోసం వేలంపాటలు జరిగించినా కఠిన చర్యలు తప్పవని సీఐ జే. జనార్ధనరావు హెచ్చరించారు. ఏ గ్రామంలోనైనా బెల్టు షాపుల నిర్వహణ, నాటుసారాయి ఆనవాళ్లు గమనించినట్లయితే 9440902367 నంబరుకు ఫిర్యాదు చేయాలని, ఫిర్యాదుదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పి. నరేంద్రకుమార్, పి. శాంతి లక్ష్మి, హెచ్‌సీ సి.హెచ్ లోకాభిరామ్, కానిస్టేబుల్ ఏ. అప్పారావు పాల్గొన్నారు.

175 మందికి ఉచిత వైద్య సహకారం

విశాలాంధ్ర -బాడంగి: హెల్త్ డొమైన్ లీ ఫార్మసీ వారి సహకారంతో 175 మందికి ఉచిత వైద్య సహకారం అందించామని. దీక్ష వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు శాంతి తెలిపారు. ఎత్తుకనా సమీపన గల దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ కార్యాలయంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బాడంగి, ముగడ, వీర సాగరం, లక్ష్మీపురం, డొంకిన వలస తదితర గ్రామాల మప్రజలు లకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సింగిరెడ్డి భాస్కర్ రావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తెంటు రవిబాబు, కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎల్ సత్యం , లీ ఫార్మసీ సిబ్బంది ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలా రాణి , క్యాంప్ కోఆర్డినేటర్లు సరోజిని , జయలక్ష్మి , డాక్టర్.రావు బాబు , పోషకాహార నిపుణురాలు మాధురి, జి.ఎన్.ఎం భాగ్యలత , లీ ఫార్మా బృందం ఎంపీటీసీ పాలవలస గౌరు బొత్సవానివలస ఆదినారాయణ కంటి వైద్య నిపుణులు త్రినాధ రావు దీక్ష మహిళ వెల్ఫేర్ సొసైటీ మరియు మండలి సిబ్బంది శ్రీరామ్ మూర్తి వెంకటరావు భీమారావు ఈశ్వర్ రావులతో వివిధ గ్రామాల పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర - విజయనగరం టౌన్: జెఎన్టియు జీవి విశ్వవిద్యాలయంలో డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య వివి సుబ్బారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ కృషిని అట్టడుగు వర్గాల వారికి ఆయన చూపిన మార్గాన్ని గుర్తు చేసుకుంటూ సమసమాజ స్థాపన ధ్యేయంగా అదే అంబేద్కర్ ఆశయంగా మనందరం పనిచేయాలని సూచించారు. ఇదే విధంగా మన విశ్వవిద్యాలయాన్ని కూడా పునర్నిర్మించుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి రిజిస్టర్ జయసుమ, ఆర్ అండ్ డి డైరెక్టర్ ప్రొఫెసర్ స్వామి నాయుడు, డైరెక్టర్ ప్రొఫెసర్ కెసిబి రావు, ప్రొఫెసర్ బాబులు, ప్రొఫెసర్ రాజేశ్వరరావు, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ సౌభాగ్య లక్ష్మి ఇతర అధ్యాపక సిబ్బంది అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాల సందర్శనలో ఎంఈఓ

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని జాకేరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు శనివారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఉదయం పాఠశాల ప్రార్థన కార్యక్రమాన్ని పరిశీలించి విద్యార్థుల అనుసరణ, క్రమశిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాల పరిసరాలు, తరగతి గదులు, కిచెన్ గార్డెన్, మిడ్‌డే మీల్ వంటశాల వంటి విభాగాలను సమీక్షించారు. చదువు బోధన నాణ్యతను ప్రత్యక్షంగా పరిశీలించేందుకు విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ పాఠాలను చదివించడం, రాయించడం నిర్వహించారు. చతుర్విధ ప్రక్రియలు, గుణకార పట్టికలు చదివించడం వంటి శిక్షణాత్మక కార్యక్రమాలలో పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతిని అంచనా వేశారు. విద్యార్థులకు అందజేస్తున్న రాగి జావ నాణ్యతను పరిశీలించిన విద్యార్థులకు అందిస్తున్న ఆహారం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సి ఆర్ ఎం టి కె.రామప్రసాద్ పాల్గొన్నారు.

నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర -తెర్లాం: తెర్లాం మండలం అప్పలమ్మపేట గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయ భవనం నిర్మాణానికి శనివారం శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) శంకుస్థాపన చేశారు. ఎన్ ఆర్ ఈ జి ఎస్ మరియు ఆర్ జి ఎస్ ఏ మ్యాచింగ్ గ్రాంటు నిధులు రూ32,00,000 లతో ఈ భవనాన్ని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ నర్సుపల్లి వెంకటనాయుడు , మర్రాపు శంకర్రావు , మర్రాపు యుగంధర్, కరణం రమేష్ నాయుడు , సర్పంచ్ గురవాన పార్వతి , సర్పంచ్ ప్రతినిధి గురవాన సూర్యనారాయణ , గురవాన బాలకృష్ణ , బెవర సూర్యనారాయణ , వాడాడ సత్యంనాయుడు , బెవర స్వామినాయుడు , పాలవలస సత్యంనాయుడు , ముదిలి వెంకటనాయుడు , బెవర రాము , సన్యాసినాయుడు , కలిశెట్టి నాగభూషణ రావు , సాకేటి సింహాచలం మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతికార్యక్రమం



విశాలాంధ్ర-గుర్ల: రాజ్యాంగం నిర్మాత, ప్రపంచం మేధావి, ప్రజా హక్కులు ప్రధాత, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతికార్యక్రమం గుర్ల మండలం ఆఫీస్ వద్ద అంబేద్కర్ విగ్రహం నకు ఘనంగా నివాళులు అర్పిస్తున్న.పలువురు జోహార్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జోహార్ అంటూ నినాదాలు తెలియజేశారు. అనంతరం. డి.ఎస్.పి. ఎస్. రాఘవులు. ఎయిమ్ జిల్లా కన్వీనర్ కెల్ల. భీమారావు. ఇరువురు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానమే ఈ దేశానికీ శరణ్యం అని డాక్టర్ బాబాసాహెబ్అంబేద్కర్ కొందరు వారు కాదు అందరు వారు అన్నారు ఈ కార్యక్రమంలో సీ.ఐ.జి. శంకరరావు. గుర్ల మండల. తాసిల్దార్ పి ఆదిలక్ష్మి.గుర్ల మండలం ఎయిమ్ కన్వీనర్.తలే. నారాయణప్పడు.గుర్ల పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్. పి. నారాయణరావు.ఎం.ఇ ఓ. పి. భానుప్రకాష్.ఉపాధి హామీ. ఏ.పీ.ఓ. రత్నమాల. గుర్ల మండల వ్యవసాయ శాఖ అధికారి ఎ. తిరుపతి రావు. సీడీపీఓ. ఆరుద్ర. ఎంపీడీఓ.ఆఫీస్ సూపరింటెంట్ . ఏ. వరప్రసాద్. గుర్ల మండల ఎయిమ్ సైనికులు.వివిధ గ్రామాల ఎయిమ్ కన్వీనర్ లు కమిటీ సభ్యులు మండల అధికారులు మహిళలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర విజయనగరం
పేజీ : 3
ఆదివారం 07, డిసెంబర్ 2025

నగరంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు

విశాలాంధ్ర-విజయనగరం: నగరంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని విజయ నగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఆయన ఆదేశాలతో ప్రజారోగ్య సిబ్బంది నగరవ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారు. అనుమానిత కేసులను నమోదుచేసి తక్షణమే వైద్య సహాయం అందించేందుకు కృషి చేస్తున్నారు. బృంద పారిశుధ్య కార్మికులు పలుచోట్ల తుప్పలు, లత లను తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా మరింత అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ముఖ్యంగా అయ్యన్నపేట, ధర్మపురి, గాజులరేగ వంటి విలీన గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య విధానాలపై దృష్టి సారించామన్నారు. చెత్తాచెదారాలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించుకోవాలని చెప్పారు

50 శాతం సబ్సిడీపై సమీకృత పశుదాణా పంపిణీ

పశు వైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి

విశాలాంధ్ర-వేపాడ : 50 శాతం సబ్సిడీపై సమీకృత పశుదాణా పంపిణీ పశు వైద్యాధికారిణి డాక్టర్ కే.గాయత్రి

విశాలాంధ్ర-వేపాడ: పాడి రైతుల అభివృద్ధికి, పశువుల ఆరోగ్యం మెరుగుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా 50 శాతం రాయితీపై నాణ్యమైన సమీకృత పశుదాణా పంపిణీని వేగవంతం చేసినట్లు మండల పశు వైద్యాధికారిణి డాక్టర్ కోరాడ గాయత్రి తెలిపారు. శనివారం వేపాడ మండలంలోని రైతు సేవా కేంద్రాలకు మొత్తం 18 టన్నుల పశుదాణా చేరుకున్నది, ముందుగానే నమోదు చేసుకున్న పాడి రైతులకు ఈ దాణాను అందజేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన పాడి రైతులు ఈ సబ్సిడీ పథకానికి అర్హులని తెలిపిన వైద్యాధికారి డాక్టర్ కోరాడ గాయత్రి 50 కిలోల సమీకృత పశుదాణా సంచి మార్కెట్ ధర రూ. 1110.లు కాని రైతు చెల్లించవలసినది కేవలం రూ.555లు మాత్రమే అని తెలిపారు.కాగా వల్లంపూడి రైతు సేవా కేంద్రంలో పశు వైద్య సిబ్బంది పశు దాణా సంచులను దిగుమతి చేస్తూ పంపిణీ పనులను చేపట్టారు.ప్రభుత్వ అందిస్తున్న ఈ సదుపాయాన్ని మండలంలోని పాడి రైతులు పూర్తిగా వినియోగించుకోవాలని పశు వైద్యాధికారిణి కోరారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ వసతి

విశాలాంధ్ర-విజయనగరం : అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ వసతి కల్పించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య అన్నారు. ఈ మేరకు శనివారం గృహ నిర్మాణ సంస్థ డీఈ రంగారావుతో కలిసి ఎనిమిటిస్ కార్యదర్శులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉగాది నాటికి ఐదు లక్షల ఇంటి నిర్మాణాలు పూర్తి గృహప్రవేశాలు చేసే విధంగా ప్రభుత్వం ప్రణాళికలు రచించిందన్నారు. ఇందులో భాగంగా నగరపాలక సంస్థ పరిధిలో 2,300 ఇళ్లకు గృహప్రవేశాలు జరిగే విధంగా లక్ష్యాలను నిర్దేశించిందన్నారు. మధ్యలో నిలిచిపోయిన 1600 ప్రస్తుతం మంజూరైన 700 ఇళ్లను పూర్తి చేసే విధంగా ఎమినిటీస్ కార్యదర్శులు, గృహనిర్మాణ సంస్థ సిబ్బంది చొరవ చూపాలని అన్నారు. ఈ విషయమై ప్రతి శనివారం ప్రగతి నివేదికలపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తామన్నారు. లబ్ధిదారులలో మరింత చైతన్యం తీసుకువచ్చి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే విధంగా కృషి చేయాలని సూచించారు.

దీర్ఘకాల అద్దె బకాయిలను ఉపేక్షించబోము

విశాలాంధ్ర-విజయనగరం : దీర్ఘకాల అద్దె బకాయిలను ఉపేక్షించబోమని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య స్పష్టం చేశారు. ఆయన ఆదేశాలతో శనివారం సహాయ కమిషనర్ కిల్లాన అప్పలరాజు నగరపాలక సంస్థ ఆధీనంలో ఉన్న దుకాణ సముదాయాలకు వద్దకు వెళ్లి అద్దె బకాయిలను రాబట్టారు. దీర్ఘకాల బకాయిలు ఉన్న దుకాణాలను సీజ్ చేశారు. మరికొందరు గడువు కోరిన మీదట వెసులుబాటు కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో అద్దెలను చెల్లించి సంస్థకు సహకరించాలని చెప్పారు. లేని యెడల రెడ్ నోటీసులు జారీచేసి బకాయిలు వసూలు చేస్తామన్నారు. దీర్ఘకాల బకాయిలు ఉన్నట్టయితే దుకాణాలను సీజ్ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు. సర్పంచ్ కండి రమేష్

విశాలాంధ్ర-బాడంగి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని బాడంగి సర్పంచ్ రమేష్ అన్నారు. స్థానిక దళితవాడలో బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి ఆర్ అంబేద్కర్ దేశానికి ఎనలేని సేవ చేశారని కొనియాడారు. భారత రాజ్యాంగం రూపొందించడానికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటిసి శ్రీనివాసరావు తో పాటు పలువురు అధికారులు, యువకులు పాల్గొన్నారు.

అబాకస్ రాష్ట్రస్థాయి పోటీలకు లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాస్థాయిలో జరిగిన అబాకస్ పోటీలలో విజయనగరం పట్టణంలో ఉన్న లక్ష్మీ గణపతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. శనివారం జరిగిన ఈ పోటీలలో పాఠశాలకు చెందిన ఐదో తరగతి విద్యార్థి ఎన్ కుశాంత్ (విజువలైజేషన్), రెండో తరగతి విద్యార్థి జి లోహిత్ కుమార్ (అబాకస్) విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు. వీరిని కళాశాల ప్రిన్సిపల్ పద్మజ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ ఫీజులతో ఉత్తమ విద్యను అందించడంతోపాటు యోగ, డాన్స్, క్రీడలు ,అబాకస్, తదితర విద్యార్థులకు మానసికంగా, శారీరకంగా ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యల సత్వర పరిష్కారమే దర్బార్ ధ్యేయం

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక్ నాయుడు



విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ప్రజా దర్బార్ ప్రత్యేక గేయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 'ప్రజాసేవే పరమావధి' అనే నినాదంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ప్రజలు పాల్గొని వారి సమస్యలను వినతిపత్రం ద్వారా మల్లిక నాయుడుకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు కృషి జరపాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువయ్యే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు సారథ్యంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో నిర్వహిస్తున్నామన్నారు. అర్హులైన ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందే దిశగా కృషి జరుగుతున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు కామ నాయుడు, దన్నాన రామచంద్రుడు, చీపురుపల్లి గరివిడి మెరకముడిదాం గొర్ల మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొద్దాంలో కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-రాజాం: రాజాం మండలం బొద్దాం గ్రామంలో శనివారం సర్పంచ్ నక్క శ్రీనివాసరావు, వైస్ ఎంపీపీ నక్క వర్రిపి మోహన్ ఆధ్వర్యంలో, వైఎస్ఆర్సీపీ నేతలు మరియు కార్యకర్తల సమన్వయంతో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రజలకు నాయకత్వం వహించిన స్థానిక వైఎస్ఆర్సీపీ నేతలు క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ అధ్యక్షులు నక్క సత్యనారాయణ, మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ నక్క ఉమామహేశ్వర రావు, వార్డ్ నెంబర్ అల్లాంగి లక్ష్మణ రావు, నక్క లోకేష్, సోషల్ మీడియా కన్వీనర్ ఆగిరెడ్డి వీరాస్వామి, బెండు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ 69వ వర్ధంతి ఘన నివాళులు

విశాలాంధ్ర-భోగాపురం: ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ శిల్పి, సామాజిక న్యాయ ఉద్యమ పితామహుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఏఐఎం ఆధ్వర్యంలో భోగాపురం లో ఆదివాసం ఎస్.సి.సి కాలనీ వద్ద నివాళు లర్పించారు.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన స్మరణను ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు అంబేద్కర్ జీవిత సాఫల్యాన్ని, సమానత్వం, స్వేచ్ఛ, సోదరభావం వంటి విలువలను బట్టి ఆయన చూపిన కట్టుబాటును స్మరించుకున్నారు. భారత రాజ్యాంగ రూపకల్పనలో అంబేద్కర్ దూరదృష్టి, అట్టడుగు వర్గాల సాధికారత కోసం చేసిన పోరాటం నేటికీ కోట్లాది మందికి స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎం రాష్ట్ర నాయకుడు బీవీ రమణ, భోగాపురం కన్వీనర్ ముక్కు గణపతి , గ్రామస్తులు గురుమూర్తి, శ్రీను, రమణ సహా గ్రామ పెద్దలు, పిల్లలు, మహిళలు పాల్గొన్నారు.

లైంగిక వేధింపుల నివారణపై అవగాహన

మండల స్థాయి అధికారులు స్పష్టమైన మార్గదర్శకాలు

విశాలాంధ్ర-మెంటాడ: జిల్లా డిఐఎ & హెచ్.ఓ డా. జీవన్ రాణి ఆదేశాల మేరకు ఆర్‌బిఎస్‌కె విభాగం నుంచి క్లినికల్ సైకాలజిస్ట్ ఉదయ్, శ్రీనివాసుల అధ్యర్యంలో మెంటాడ జెడ్పీహెచ్ స్కూలులో శనివారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అడపిల్లలపై లైంగిక దాడులు ఎలా జరిగాయి, అవి ఎలా నివారించాలి, అలాగే పోక్సో చట్టం పిఓసిఎస్ఓ ముఖ్యాంశాలను విద్యార్థులకు వివరించారు.దీనితో పాటు మండల కేంద్రంలోని మెంటాడ హైస్కూల్‌లో జిల్లా, మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఆడపిల్లలపై పెరుగుతున్న లైంగిక వేధింపులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టం చేశారు. సమాజంలో జరుగుతున్న అఘాయిత్యాల దృష్ట్యా పాఠశాలలు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశానికి మండల విద్యా అధికారి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు, పోలీసు శాఖ ప్రతినిధులు, ఐసిడిఎస్ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. విద్యార్థుల భద్రత కోసం ప్రతి పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ సెషన్లు, సీసీ కెమెరా మానిటరింగ్‌ను తప్పనిసరి చేయాలని ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఎంపీడీఓ పప్పు సుదర్శన్ మాట్లాడుతూ "ఆడపిల్లలపై దాడులు పెరుగుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ ముందస్తు చర్యలు తీసుకోవాలి. పాఠశాలలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కలిసి పనిచేస్తేనే ఇలాంటి ఘటనలను అరికట్టగలం. ప్రతి సంఘటనను వెంటనే పోలీసులకు తెలియజేయాలని" అన్నారు. పాఠశాలల్లో "గుడ్ టచ్-బ్యాడ్ టచ్" వంటి కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి, హెల్ప్‌లైన్ నంబర్లను పిల్లలకు తెలియజేయాలని అధికారులు సూచించారు. విద్యార్థులు తమ హక్కులను ఎలారక్షించుకోవాలో అవగాహన కల్పించారు. సమావేశంలో పాఠశాల గదులు, భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించి తక్షణం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఈఓ కె. మోహన్‌రావు, ఆంధ్ర ఎస్సై కె. సీతారాం, మెంటాడ పిహెచ్‌సి డాక్టర్ జి. కల్పన, సిహెచ్ఓ సత్యనారాయణ, మేపువల్లి హైస్కూల్ హెచ్ఎం శ్రీనివాసరావు, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ఏ.ఎన్.యమ్ సంతోషి అనుపత్రి సిబ్బంది గ్రామస్తులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సుజల స్రవంతి భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి

కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు భూసేకరణ, నిర్మాణానికి సంబంధించి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఇప్పటివరకు జరిగిన భూసేకరణ, పూర్తి చేయాల్సిన ప్రక్రియను గ్రామాలవారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రూ.17,050 కోట్ల అంచనా వ్యయంతో ఉత్తరాంధ్రలో సుమారు 8 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని చెప్పారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలోని సుమారు 3.865 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణాన్ని రెండు దశలుగా చేపట్టడం జరుగుతోందని, రెండో దశలోని మొత్తం 6 ప్యాకేజీల్లో మొదటి ప్యాకేజీలో కొంత భాగంతోపాటు, 2,4,5,6 ప్యాకేజీలు విజయనగరంలో ఉన్నాయని వివరించారు. విజయ నగరం జిల్లాలో మొత్తం 9,630 ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉండగా, దీనిలో కేవలం కాలువల నిర్మాణం కోసమే 4,495 ఎకరాలు అవసరం ఉంటుందని చెప్పారు. తక్షణ ప్రాధాన్యతగా 339.68 ఎకరాలను సేకరించాల్సి ఉందన్నారు. వెంటనే రైతులతో సమావేశాలను నిర్వహించి ప్రక్రియను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి ప్రతివారం వారం సమీక్షా సమావేశాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రాజెక్టు ఈఈ ఉమేష్‌కుమార్, భూసేకరణ విభాగం ఎస్‌డిసి కళావతి, చీపురుపల్లి ఆర్‌డిఓ సత్యవాణి, పలువురు డిఈలు, తాహసీల్దార్లు, డిటీలు పాల్గొన్నారు.

మహిళలు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

విశాలాంధ్ర-విజయనగరం రూరల్ : కేంద్ర ప్రభుత్వాలు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా ప్రతి ఇంట్లో ఒక్క మహిళా పారిశ్రామికవేత్తగా తయారవ్వాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యమని డీఆర్‌డీఏ-వెలుగు పథక సంచాలకుడు శ్రీనివాస్ పాణి అన్నారు. శనివారం విజయనగరం మండలంలో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఏర్పాటు చేసిన జీవనోపాధుల యూనిట్లను ఆయన పరిశీలించారు. ఈ మేరకు విజయనగరం మండలంలోని బెజ్జిపొంతంపేట పంచాయతీలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంబ్రాయిడరింగ్, బ్యూటీషియన్ యూనిట్లను ఆయన పరిశీలించారు. వాటికి చెందిన వివరాలను యూనిట్ నిర్వాహకురాలైన రమతో మాట్లాడి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, బ్యాంకు లింకేజీ, స్త్రీనిధి, ఉన్నతి వంటి పథకాలను అందిస్తున్నామని తెలిపారు. ఆయా పథకాల ద్వారా తక్కువ వడ్డీకే రుణాలను మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది ఆయా పథకాల ద్వారా సుమారు రూ.689 కోట్ల వరకు మహిళలకు అందించామని తెలిపారు. తీసుకున్న డబ్బులు సొంతానికి కాకుండా ఇటువంటి స్వయం ఉపాధి యూనిట్లు ఏర్పాటుకు ఉపయోగం చుకోవాలని తెలిపారు. మహిళలు ముందుకు వస్తే ఎటువంటి పథకాలైన ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం స్థానికంగా ఉన్న బ్రిక్స్ యూనిట్ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఏపీఎం స్వామి, సిబ్బంది జగన్ తదితరులు పాల్గొన్నారు.

పెన్షనుదారులు తప్పనిసరిగా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించాలి

2026 జనవరి 1 తేది నుండి ఫిబ్రవరి 28 తేదిలోగా సమర్పించాలి

ట్రెజరీ శాఖ సూచనలు జారీ

– జిల్లా ఖజానా అధికారి వి.నాగమహేష్

విశాలాంధ్ర -విజయనగరం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పెన్షనుదారులు మరియు కుటుంబ పింఛనుదారులు తమ లైఫ్ సర్టిఫికేట్ (జీవన ప్రమాణపత్రం)ను 2026 సంవత్సరానికి తప్పనిసరిగా 2026 జనవరి 1 నుండి ఫిబ్రవరి 28 లోపు మాత్రమే సమర్పించవలసినదిగా (ట్రెజరీస్ &ఎ అకౌంట్స్ శాఖ సంచాలకులు వారు సూచనలు జారీ చేసారని జిల్లా ఖజానా అధికారి వి.నాగమహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 2025 మరియు డిసెంబర్ 2025 లో సమర్పించిన లైఫ్ సర్టిఫికేట్లు 2026 సంవత్సరానికి చెల్లవని ఆయన తెలిపారు. కాబట్టి 2025 లో ముందే లైఫ్ సర్టిఫికేట్ ఇచ్చినవారు కూడా తప్పనిసరిగా 01-01-2026 నుండి 28-02-2026 మధ్యలో మళ్లీ సమర్పించాలని ఆయన తెలిపారు. పెన్షన్ విడుదలలో ఇబ్బందులు తలెత్తకుండా సూచించిన తేదీల్లో లైఫ్ సర్టిఫికేట్లు తప్పనిసరిగా సమర్పించవలెనని పెన్షనుదారులకు విజ్ఞప్తి చేసారు. పెన్షనుదారుల సౌకర్యార్థం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపఖజానా కార్యాలయాలు, జిల్లా ఖజానా కార్యాలయాలు, అలాగే జీవన ప్రమాణ్ పోర్టల్ / App (Jeevan Pramaan) ద్వారా లైఫ్ సర్టిఫికేట్ సమర్పించుటకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ సమర్పణకు అవసరమగు పత్రాలు పిపిఓ నెంబర్ ఆధార్ నెంబర్, బ్యాంక్ ఖాతా సంఖ్య, మొబైల్ నంబర్ (ఓటీపీ కోసం తప్పనిసరి) లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ కోసం కార్యాలయాలకు వెళ్లే పెన్షనుదారులు తప్పనిసరిగా తీసుకురావాలని జిల్లా ఖజానా అధికారి వి.నాగమహేష్ సూచించారు.

నేటి వరకు 78 వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరణ

13,017 మంది రైతులకు రూ. 140 కోట్లు చెల్లింపు

: జెసి సేథు మాధవన్

విశాలాంధ్ర -విజయనగరం: జిల్లాలో ఈ ఖరీఫ్ 2025-26 సీజన్కు గాను 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం ని?యుంచగా ఇప్పటివరకు 326 ఆర్ఎస్‌కె ల ద్వారా 14,426 మంది రైతుల నుండి సుమారు 78,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని సంయుక్త కలెక్టర్ సేథు మాధవన్ తెలిపారు. శనివారం కలెక్టరేట్ నందు మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లకు ఇప్పటివరకు సి.ఎం.ఆర్ (%జుఆర్‌సి వీజుకీత్రీమం =జుఎ%) %ఈజు×% వారికి డెలివరీ చేసే కార్యక్రమంలో కెవిఎల్ పురం ఎస్ దబ్ల్యూ సి గోదాములో జాయింట్ కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటి వరకు కొనుగోలు చేసిన ధాన్యానికి గాను రైతులకు రూ.140 కోట్లు చెల్లించడం జరిగిందని, 13,017 మంది రైతులు లబ్ధి పొందారని తెలిపారు. రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించటం జరుగుతుందని వివరించారు.

శ్రీ కేవీర్ వరలక్ష్మి రైస్ ఇండస్ట్రీ పోర్టల్ నుండి డి-ట్యాగ్

చీపురుపల్లి మండలం, జి. అగ్రహారం గ్రామానికి చెందిన యల్లంటి సూర్యారావు, బూరాడ రమణ, తుంపిలి త్రినాధ్ అనే రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు చీపురుపల్లి మండలానికి చెందిన శ్రీ కేవీర్ వరలక్ష్మి రైస్ ఇండస్ట్రీ పై ఈ వారం విచారణ జరిపించామని జెసి తెలిపారు. వారు ఎక్కువ కేజీలు డిమాండ్ చేస్తున్నట్లు విచారణ లో తేలడంతో శ్రీ కేవీఆర్ వరలక్ష్మి రైస్ ఇండస్ట్రీ రైస్ మిల్లును పోర్టల్ నుండి డి-ట్యాగ్ చేసి తదుపరి ధాన్యం కేటాయింపు చేయకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవటం జరిగిందని జెసి వివరించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల కార్పొరేషన్ జిల్లా మేనేజర్ బి. శాంతి కుమారి, ఎఫ్ సి ఐ క్వాలిటీ మేనేజర్ రీనా, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ సత్యనారాయణ, జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బి. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ కోటి సంతకాల సేకరణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట : పట్టణంలో వైసీపీ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్.కోట దేవి గుడి జంక్షన్ దగ్గర జరిగిన మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జి కడుబండి శ్రీనివాసరావు హాజరు అయ్యారు. ఈ ఆయన మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం, వైద్యం అందించాలనే లక్ష్యంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించిన 17 ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది అని ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఎస్.కోట గ్రామం లో సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ & నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మమ్ములూరి వెంకటలక్ష్మి, ఎస్.కోట మండల పార్టీ అధ్యక్షులు మోపాడ కుమార్, వైస్ ఎంపిపి చెల్లి వెంకటరమణ,పార్టీ సీనియర్ నాయకులు వాకాడ రాంబాబు, పోతానాపల్లి సర్పంచ్ కూనిరెడ్డి వెంకట్రావు, మాజీ పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పోలమరశెట్టి రామకృష్ణ మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-జామి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం మండ లంలోని చింతాడ గ్రామంలో అంబేద్కర్ ఇండియన్ మిషన్ మండల కన్వీనర్ కాటపల్లి రామారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శృంగవరపుకోట నియోజకవర్గ అంబేద్కర్ ఇండియన్ మిషన్ జిల్లా మీడియా కోఆర్డినేటర్ పి. రాజేష్ ఆధ్వర్యంలో మండల లో అంబేద్కర్ ఇండియన్ మిషన్ మండల కన్వీనర్ గుడివాడ అంజనేయులు, నెల్లి ప్రసాద్ కొత్తూరు గ్రామ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాటపల్లి రామారావు మాట్లాడుతూ డిసెంబర్ 6న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అన్నారు. అంబేద్కర్ అందరికీ సమాన విద్య, ఉద్యోగం,ఉపాధి, రక్షణ, నివాసం భావ ప్రకటనకు సమ న్యాయం రాజ్యాంగంలో పొందుపరిచిన భారత పిత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. సమ సమాజనిర్మాణంలో బాబాసాహెబ్ ను ప్రపంచ దేశాలు మరియు ఐక్యరాజ్య సమితి "సింబల్ ఆఫ్ నాలెడ్జ్"గా గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు అంబేద్కర్ వాదులు తదితరులు పాల్గొన్నారు.

ఏపీఎన్జీ జీఓ ఎన్నికలు ఏకగ్రీవంగా

అధ్యక్షుడిగా కొమ్మూరు దుర్గారావు

విశాలాంధ్ర-భోగాపురం : ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్, నాన్-గెజిటెడ్ అధికారుల సంఘం భోగాపురం తాలూకా యూనిట్ ఎన్నికలు డిసెంబర్ 5న ఏకగ్రీవంగా పూర్తయ్యాయి. ప్రతి పదవికి ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలు నిర్వహణగా జరిగాయని ఎన్నికల అధికారులు తెలిపారు. కొత్తగా అధ్యక్షుడిగా కొమ్మూరు దుర్గారావు, సహాధ్యక్షుడిగా సి.హెచ్. సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కె. సునీల్, ఎన్. రవికుమార్, డి. రవికుమార్, పి.కృష్ణవేణి, కార్యదర్శిగా సి.హెచ్. అప్పలనాయుడు బాధ్యతలు చేపట్టారు. మిగతా పదవులకు కూడా నూతన కమిటీ ఎన్నుకోబడింది. ఎన్నికల సందర్భంగా మహిళా ఉద్యోగులతో భారీ ర్యాలీ నిర్వహించగా, అనంతరం జరిగిన సమావేశంలో కొత్త అధ్యక్షుడు దుర్గారావు వైద్య శాఖ పారామెడికల్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కార్యదర్శి అప్పలనాయుడు పీఆర్సీ, మధ్యంతర ఉపశమనం, పెండింగ్ బిల్లులు, గ్రామ-వార్డు సచివాలయ సిబ్బంది హక్కులపై పోరాటం కొనసాగిస్తామని చెప్పారు.

రాష్ట్రస్థాయి అబాకస్ సెలెక్షన్ పలువురు విజయనగరం విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర- శృంగవరపుకోట: విజయనగరం జిల్లాలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అబాకస్ సెలెక్షన్ మొత్తం 22 పాఠశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలో ఎస్.కోట పట్టణానికి చెందిన కోమలి స్కూల్ నుండి 21 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఇందులో 4వ తరగతి విద్యార్థిని కొట్టాడ సరస్య రాష్ట్రస్థాయి సెలెక్షన్‌లో ఎంపిక కావడం ఎంతో ఆనందకరం ఇంతటి విజయాన్ని సాధించిన సరస్యకు పాఠశాల యాజమాన్యం మరియు సిబ్బంది హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అన్నారు.

అంబేద్కర్ కు ఘనంగా నివాళులు

విశాలాంధ్ర -చీపురుపల్లి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం చీపురుపల్లి పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని పలు చోట్ల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రత్యేకించి చీపురుపల్లి బాలుర ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయ సిబ్బంది పూలమాలలు వేశారు. అదేవిధంగా స్థానిక ఆర్ కళ్యాణ మండపం వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు గంట అప్పారావు సారధ్యంలో పలువురు పూలమాలలు వేసి అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. చీపురుపల్లి గ్రామీణ ప్రాంతంలోని గొల్లలపేట అలజంగి మెట్టపల్లి తదితర ప్రాంతాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయా ప్రాంతాల నాయకులు నివాళులర్పించారు..

ప్రభుత్వ భూములను అమ్మినా, కొన్నా పిఓటి చట్ట ప్రకారం చర్యలు

తాసిల్దార్ శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట (రూరల్) : మండలంలోని అసైన్ భూములు, ప్రభుత్వ భూములను అమ్మకాలు కొనుగోలులు చేసిన పి ఓ టి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ శ్రీనివాసరావు అన్నారు. పట్టణంలోని పుణ్యగిరి వెళ్లే రహదారిలో సర్వే నెం 481లోని అసైన్ భూములను జెసిబి లతో చదును చేసి అమ్మకాలు జరుగుతున్నాయన్న ఫిర్యాదు మేరకు శనివారం తాసిల్దార్ శ్రీనివాసరావు ఆ భూములను మండల సర్వేయర్ రామ తో కలిసి భూములను సర్వే చేయించారు. ఎటువంటి అనుమతులు లేకుండా అసైన్ భూములను చదును చేయించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూముల అమ్మకాలు కొనుగోలులు అక్రమమే లేదో అని విచారణ జరిపిస్తున్నామన్నారు. అమ్మకాలు కొనుగోలులు జరిగినట్లు విచారణలో ఆధారాలు బయటపడినట్లయితే పి ఓ టి చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులో సరుకులు పరిశీలన చేసిన జిల్లా సివిల్ సప్లై అధికారి మురళీనాథ్

విశాలాంధ్ర-బొబ్బిలి : పట్టణంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మండల ప్రత్యేక అధికారి మురళి నాథ్ తహశీల్దార్ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగానికి ఫిర్యాదులు చేసిన పలు ఫిర్యాదులను తహశీల్దార్ కార్యాలయంలో పరిశీలన చేశారు. ఫిర్యాదుల పైన ఫిర్యాదారులు సంత ృప్తి వ్యక్తం చేశారా లేదా పరిశీలన చేశారు. అనంతరం పట్టణంలో రేషన్ డిపో 304 లో రేషన్ నిల్వలను పరిశీలన చేసి సంత ృప్తి వ్యక్తం చేశారు. జిల్లా సివిల్ సప్లై అధికారి మురళీనాథ్ తో పాటు సివిల్ సప్లై ఉప తహశీల్దార్ రెడ్డి సాయికృష్ణ కుమార్ ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో హోంగార్డుల సేవలు క్రియాశీలకం

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: 63వ హోంగార్డ్సు ఆవిరావే దినోత్సవం పోలీసు పరేడ్ గ్రౌండులో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ముఖ్య అతిథిగా హాజరై, హోంగార్డ్సు నుండి గౌరవ వందనం స్వీకరించి, పోలీసుశాఖకు, ప్రజలకు హోంగార్డ్సు అందిస్తున్న సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ మాట్లాడుతూ - పోలీసు వ్యవస్థలో హోంగార్డ్సు అంతర్గతంగా ఒక భాగమై పోలీసులు నిర్వహించే అన్ని రకాల విధులును నిర్వహిస్తూ, పోలీసుశాఖలో క్రియాశీలంగా మారారని, పోలీసుశాఖకు హోంగార్డ్సు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివన్నారు. 63సం.లు క్రితం దేశ అంతర్గత భద్రతకు, పోలీసులకు సహాయపడేందుకు స్వఛ్ఛందంగా ఏర్పడిన హోంగార్డ్సు ఎన్నో విధాలుగా అభివ ృద్ధి చెంది, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుశాఖకు వెన్ను, దన్నుగా నిలుస్తున్నారన్నారు. పోలీసులు నిర్వహించే అన్ని రకాల బందోబస్తులు, ముఖ్య వ్యక్తుల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ , వివిధ విభాగాల్లో హోంగార్డులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. పోలీసు ఉద్యోగుల వలే హోంగార్డ్సు కూడా సాంకేతిక పరిజ్ఞానంను పెంపొందించుకొని, కంప్యూటరు ఆపరేటర్లుగా, డ్రైవర్లుగా పని చేస్తున్నారన్నారు. హోంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో, క్రమశిక్షణతో పని చేసి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరును తీసుకొని రావాలని, తద్వారా రాష్ట్ర పోలీసుశాఖకు కూడా మంచి కీర్తిని తీసుకొని వచ్చే విధంగా పని చేయాలన్నారు. హోంగార్డ్సు సంక్షేమానికి రాష్ట్ర పోలీసుశాఖ కట్టుబడి ఉందన్నారు. జిల్లా పోలీసుశాఖలో పని చేస్తూ, ఉద్యోగ విరమణ చేసినా, మరణించినా వారి కుటుంబానికి అండగా నిలిచేందుకు ఒక్క రోజు వేతనాన్ని అందజేయడం అభినందనీయమన్నారు. హోంగార్డులకి ఏ సమస్య వచ్చిన వాటిని తమ ద ృష్టికి తీసుకొని వస్తే, పరిష్కరించేందుకు చర్యలు చేపడతామన్నారు. హోంగార్డ్సు సంక్షేమంలో భాగంగా కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసామని, సర్వీసులో ఉంటూ ప్రమాద లేదా అనారోగ్య కారణాలతో మ ృతి చెందిన హోంగార్డు కుటుంబాలను, ఉద్యోగ విరమణ చేసిన వారిని ఆర్థికంగా ఆదుకొనేందుకు "చేయూత"ను అందిస్తున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించి, ప్రజలకు ఉత్తమ సేవలందించాలని, వారికి సహాయకారిగా మెలగాలని హోంగార్డులకు జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పిలుపునిచ్చారు.

హోంగార్డ్సు ఆవిరావే దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ర్యాలీని పోలీసు కార్యాలయం వద్ద జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ పచ్చ జెండాను ఊపి, ర్యాలీని

ప్రారంభించారు. ర్యాలీని పోలీసు కార్యాలయం నుండి దిశ పోలీసు స్టేషను వరకు నిర్వహించి, మానవ హారంగా ఏర్పడి, హోంగార్డ్సు విధులు, సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ డిఎస్పీ ఈ.కోటిరెడ్డి, చీపురుపల్లి డిఎస్పీ ఎస్.రాఘువులు, బొబ్బిలి డిఎస్పీ జి.భవ్యరెడ్డి, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, సిఐలు ఆర్.వి.ఆర్.కే.చౌదరి, ఈ.నర్సింహమూర్తి, సిహెచ్. సూరి నాయుడు, బి.లక్ష్మణరావు, టి.శ్రీనివాసరావు, ఆర్ఐలు ఆర్.రమేష్ కుమార్, ఎన్.గోపాల నాయుడు, టి.శ్రీనివాసరావు, డిపిఓ ఎఓ పి.శ్రీనివాసరావు, కార్యాలయ పర్యవేక్షకులు లలిత కుమారి, వెంకటలక్ష్మి, ఆర్ఎస్ఐలు ముబారక్ అలీ, మంగలక్ష్మి, సూర్యనారాయణ, రామక ృష?, ఇతర పోలీసు అధికారులు, హోంగార్డ్సు ఇన్చార్జ్ హెచ్సిలు డి.ఎస్.ఎన్. రాజు, కే.శ్రీనివాసరావు మరియు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవు

ఎస్పీ ఎ.ఆర్.దామోదర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం పట్టణంకు చెందిన ఆటో డ్రైవర్లుతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద సమావేశమై, రహదారి భద్రత నియమాలు పాటించకున్నా, మద్యం సేవించి వాహనాలు నడిపిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయనగరం పట్టణం ఆర్టీసి కాంప్లెక్సు వద్ద ఆటోలను అస్తవ్యస్తంగా నిలిపి, ఇతర వాహనాలకు, ప్రయాణీకులకు ఇబ్బందులు కలిగిస్తున్న కారణంగా ఆటోలను విజయనగరం ట్రాఫిక్ పోలీసులు సీజ్ చేయడంతో, ఆటో డ్రైవర్లు జిల్లా ఎస్పీని కలిసి, తమ ఇబ్బందులను తెలిపేందుకు పోలీసు కార్యాలయంకు రావడంతో, జిల్లా ఎస్పీ వారికి కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - రహదారి భద్రత అందరి బాధ్యతని, ఆటో డ్రైవర్లు నిర్లక్ష్యం కారణంగా ఎక్కువగా రహదారి ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. ఆటో డ్రైవర్లు నిబంధనలు మేరకు నడుచుకుంటే రహదారి ప్రమాదాలు తగ్గడమే కాకుండా, ట్రాఫిక్ అవాంతరాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. ఆటో డ్రైవర్లు సమస్యలను మానవత ద ృక్పథంతో అర్థం చేసుకొని, ఆటోలకు ఈ-చలానాలను విధించడం లేదన్నారు. కానీ, చాలామంది ఆటో డ్రైవర్లు రహదారి భద్రత నియమాలు పాటించడం లేనందున, ఆర్టీసి కాంప్లెక్సు , ఇతర ముఖ్య కూడళ్ళలో ఆటోలను అస్తవ్యస్తంగా నిలపడం వలన ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో పాటు, ఇతర వాహనదారులు, ప్రయాణీకులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకే ఆర్టీసి కాంప్లెక్సు, ఎత్తు బ్రిడ్జి, దాసన్నపేట రైతు బజారు, గంట స్తంభం వద్ద నిర్లక్ష్యంగా పార్కింగు చేసిన ఆటోలను సీజ్ చేసామన్నారు. ఇకపై రహదారి భద్రత నియమాలు పాటిస్తే, సానుకూలంగా వ్యవహరిస్తామని, లేకుంటే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆటోలకు రిజిస్ట్రేషను పత్రం, ఆటో నడిపేందుకు డ్రైవింగు లైసెన్సు, ప్రమదాల్లో

గాయపడిన లేదా మ ృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు పరిహారం చెల్లించేందుకు ఇన్సూరెన్సు, కాలుష్యం నియంత్రణకు పొల్యూషను ధ ృవ పత్రం తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిమితికి మించి ఆటోల్లో ప్రయాణీకులను అనుమతించవద్దని, డ్రైవరు సీటులోకి ప్రయాణీకులను కూర్చోబెట్టవద్దని, ఆటో డ్రైవర్లు యూనిఫాం ధరించాలని, నిబంధనలకు విరుద్ధంగా స్కూలు పిల్లలను అనుమతించవద్దన్నారు. ప్రతీ ఆటో డ్రైవరు రహదారి భద్రత నియమాలు పాటించి, రహదారి ప్రమాదాలను నియంత్రించేందుకు పోలీసుశాఖకు సహకరించాలని కోరారు. ఆటోల్లో ప్రయాణించే మహిళలు, మైనరు బాలికలను వేధింపులకు గురి చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రయాణీకులు ఏమైన విలువైన వస్తువులను, బ్యాగులను ఆటోల్లో మరిచిపోతే స్థానిక పోలీసు స్టేషనుకు అందజేయాలన్నారు. చాలా కేసుల్లో ఆటో డ్రైవర్లు నిందితులుగా మారుతున్నారన్నారు. ఆటో డ్రైవర్లు అసాంఘిక కార్యకలాపాలకు, నేర ప్రవ ృత్తికి స్వస్తి పలకాలని హితవు పలికారు. ఆటో డ్రైవర్లుతో త్వరలో సమావేశం నిర్వహించాలని, ఆటోలకు ప్రత్యేకం గా సీరియల్ నంబర్లును ఇవ్వాలని, నంబర్లు చూడగానే ఆటో యజమాని, డ్రైవరు, చిరునామ వంటి వివరాలు తెలిసే విధంగా కంప్యూటరైజ్ చేయాలని ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ సిహెచ్.సూరి నాయుడు, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, ట్రాఫిక్ ఎస్ఐ ఎస్.బాస్కర రావు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

కొందరు చేసిన సేవలు మరువలేనివి

ఎంపీపీ, వైస్ ఎంపీపీ,జడ్పీటీసీప్రజాప్రతినిధులు

రిటైర్డ్ తాసిల్దార్ ఐజాక్ కు ఏఈ. వినయ్‌కుమార్ కు ఘన సన్మానం

విశాలాంధ్ర-వంగర : రిటైర్డ్ తహసీల్దార్ డి ఐజాక్,మరియు ఎలక్ట్రికల్ ఏఈ వినయ్ కుమార్ లకు స్థానిక ఎంపీడీవో ఆఫీసు ఆవరణలో ఎంపీపీ. యూ.సురేష్ ముఖర్జీ అధ్యక్షతన శనివారం వారికీ ఘన సన్మానం చేశారు. మండలం లో వారు విధి నిర్వహణ కాలంలో ప్రజలకు పార్టీలకతీతంగా నిస్వార్ధంగా సేవలు అందించారని అటువంటివారిని మండల ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని ఎంపీపీ యు. సురేష్ ముఖర్జీ, జడ్పీటీసీ ప్రతినిధి కరణం సుదర్శన్ రావు, వైస్ ఎంపీపీ కిమిడి ఉమామహేశ్వరరావు, మరియు మండల ప్రజాప్రతినిధులు అన్నారు. సేవలే మనిషికి గుర్తింపునిస్తాయని కరోనా సమయంలో కూడా ప్రజలకు చేరువులో ఉండి , రైతులు విద్యార్థుల యొక్క సమస్యను వెంటవెంటనే తీర్చే వ్యక్తి తాసిల్దార్ డి ఐజాక్ అని అన్నారు. గ్రామాల్లో విద్యుత్ సమస్య లేకుండా నిరంతరం పర్యవేక్షించి, గ్రామాలలో సమస్యను అధిగమించడంలో ఎలక్ట్రికల్ ఏఈ వినయ్ కుమార్ సేవలు మరువ లేనివని అని,ముందుగా గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఏ ఏ సమయంలో ఉంటుందనే సమాచారం కూడా ప్రజలకు చేరవేయడంలో అతనికి అతనే సాటి అని వారు అన్నారు. మరి కొందరు మాట్లాడుతూ ప్రజలకు చేరువులో ఉండే అధికారులని ప్రజలు ఎప్పుడు మర్చిపోరని అటువంటి వారికి ఈ సన్మానం చాలా చిరు సన్మానమని పలువురు

ప్రజాప్రతినిధులు అన్నారు, తహసీల్దార్ పి రామారావు మాట్లాడుతూ మంచి సేవలు అందించిన అధికారులకు ఇటువంటి సన్మానం చేయడం ఓ గొప్ప అద ృష్టమని, ఇటువంటి సన్మానం ఎక్కడా జరగలేదని, ఉద్యోగంలో ఉన్న వారికి సన్మానం చూసాము కానీ, రిటైర్ అయిన మర్చిపోకుండా సేవలు అందించిన తాసిల్దార్ డి. ఐజాక్ ను, మరియు విద్యుత్ శాఖ ఏఈ వినయ్ కుమార్ ను ఇంత ఘనంగా సన్మానించడం వంగర మండల ప్రజలకు మరియు ఎంపీపీ, జడ్పీటీసీ ఇతర ప్రజా ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. మా యొక్క వీధుల్లో మంచిగా "పని చేయుటకు ఇదొక చక్కటి ఆదర్శనీయమని ఉదాహరణ అని అయన అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్, ఎంపీటీసీ లు డిప్యూటీ ఎంపీడీవో కె. రామారావు, డాక్టర్ ఈశ్వర రావు, సుష్మతి దయాన, ఏవో కన్నబాబు, ఏఈ సాంబశివరావు, ఆల్ డబ్ల్యూ ఎస్ జె చిన్నరావు పంచాయతి రాజ్ జె ఈ ప్రభాకర్, ఏపీఎం మంగమ్మ, ఏపీవో సత్యవతి, ఆర్ ఐ లు రామారావు, తదితరులు పాల్గొన్నారు.

అధిక మొత్తంలో మృతి చెందిన గొరస చేపలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలి

ప్రజారోగ్య సిబ్బందికి నగరపాలక సంస్థ కమిషనర్ నల్లనయ్య ఆదేశం

విశాలాంధ్ర-విజయనగరం: స్థానిక పెద్ద చెరువులో అధిక మొత్తంలో మృతి చెందిన గొరస చేపలను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని ప్రజారోగ్య సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన పెద్ద చెరువు చుట్టూ కలియతిరిగి పరిస్థితిని సమీక్షించారు. గత రెండు రోజులుగా పెద్ద చెరువులో గొరస చేపలు విపరీతంగా మృతి చెందడం వల్ల అవి నీటిలో తేలి దుర్గంధ భరిత వాతావరణం వెదజల్లుతోంది. దీనిని గమనించిన కమిషనర్ పల్లి నల్లనయ్య ప్రజారోగ్య మరియు మత్స్యశాఖ సంయుక్తంగా మృతి చెందిన చేపలను తొలగించి, యదాస్థితికి తీసుకురావాలని ఆదేశిం చారు. దీంతో ఇరు శాఖల సిబ్బంది మృతి చెందిన చేపలను పెద్ద ఎత్తున సేకరించి వాటిని గుణుపూరు పేట లో ఉన్న డంపింగ్ యార్డ్ వద్ద గొయ్యి తీసి పాతి పెడుతున్నారు. అలాగే పెద్ద చెరువు చుట్టూ బ్లీచింగ్, ఇతర రసాయనాలను పిచికారీ చేసి శు భ్రపరుస్తున్నారు. ఈ విషయమై కమిషనర్ పల్లి నల్లనయ్య

మత్స్యకారులతో సమావేశమై చేపల మృతికి గల కారణాలను తెలుసుకోవాలని ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి ని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన మత్స్యకార సంఘం ప్రతినిధులతో సమావేశమై పలు విషయాలపై చర్చించారు.

10

కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టాలి

జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: మోసపూరితో హామీలతో గద్దెనెక్కిన కూటమి పాలకులను ప్రజాకోర్టులో దోషులుగా నిలబెట్టే వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నాడు చీపురుపల్లి పార్టీ కార్యాలయంలో చీపురుపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం ప్రజలకు ఉచిత విద్య ఉచిత వైద్యం అందజేయాలన్న రాజ్యాంగ నిబంధనలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కింది అన్నారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటు పరం చేస్తూ పేద విద్యార్థులకు వైద్య విద్యను అందజేయకుండా కూటమి పాలకులు దోపిడీ కీ పాల్పడుతున్నారన్నారు. విద్యను కూడా ప్రైవేటుపరం చేస్తూ ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తున్న ఘనత కూటమి పాలకులకే దక్కుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతి సామాన్యుడికి న్యాయం జరిగిందన్నారు. ప్రస్తుత కూటమి పాలనలో రైతులకు సామాన్యులకు పాలకులు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కాగితాలకే పరిమితమైంది తప్ప వాస్తవ రూపం క్షేత్రస్థాయిలో లేదన్నారు. ఏడాదిన్నర కూటమిపాలనలో ప్రజలకు అన్యాయమే జరిగింది తప్ప ఏ ఒక్కరికి న్యాయం జరగలేదు అన్నారు. తాజాగా పేరెంట్స్ మీటింగ్ పేరుతో సినిమా సెట్టింగ్ల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు విద్యాశాఖ మంత్రి జిల్లాలో పర్యటించి ప్రజలను తప్పుదో పట్టించారన్నారు. పత్రికల్లో ప్రకటనల కోసమే సెట్టింగ్లతో ఏర్పాటు చేసిన పాఠ శాలలో మీటింగ్లు ఏర్పాటు చేసి

చేతులు దులుపుకున్నారన్నారు. వాస్తవంగా పేరెంట్స్ మీటింగ్ అక్కడ ఉన్న పాఠశాలలో జరపాలన్నారు. దీనికి భిన్నంగా చేయడం వెనుక కేవలం కూటమి మోసపూరిత హామీలు తేటతెల్లమే అన్నారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి విద్యావంతులు, విద్యార్థులు మేధావులు, సామాన్యులు సైతం రాష్ట్రంలో కోటి మంది వ్యతిరేకిస్తున్నారని, కోటి మంది వ్యతిరేకత కూటమిపాలనను నేలమట్టం చేస్తుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ నెల 10న చీపురుపల్లి ప్రధాన కేంద్రం నుండి నియోజకవర్గంలో సేకరించిన కోటి సంతకాల పత్రాలను భారీ ర్యాలీ మధ్య విజయనగరంకు తరలించి, ఈనెల 15న విజయనగరం జిల్లా కేంద్రంలో భారీ నిరసన కార్యక్రమంతో గవర్నర్కు కోటి సంతకాల పత్రాలను చేరవేయనున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, సూర్యనారాయణ రాజు, ఇప్పిలి అనంతం వలి రెడ్డి శ్రీను మీసాల వరహాల నాయుడు చీపురుపల్లి గరివిడి మెరకు ముడుదాం గొర్ల మండలాల ముఖ్య నాయకులు ఎంపీపీలు సర్పంచులు తదితరులు హాజరయ్యారు.

విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతుల కల్పన

విశాలాంధ్ర-శృంగవరపుకోట: పట్టణంలో విలేకరులకు కేటాయించిన ఇళ్ల స్థలాల్లో మౌలిక వసతుల కల్పన దిశగా అడుగులు పడ్డాయి. ఈ స్థలాల్లో మంచినీటి సౌకర్యం కోసం మండల పరిషత్ నిధులతో మంజూరైన బోరు పనులకు ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు నేడు శంకుస్థాపన చేశారు.గతంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి హయాంలో ఎన్నడూ లేనివిధంగా విలేకరులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. నాడు జర్నలిస్టుల సంక్షేమం కోసం కేటాయించిన ఈ స్థలాలను, నేడు నివాసయోగ్యంగా మార్చేందుకు అభివ ృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మండల పరిషత్ నిధుల నుండి బోరు మంజూరు చేసామని, త్వరలోనే నీటి సౌకర్యం అందుబాటులోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోమేశ్వరావు, వబ్బిన సతీష్, మొపాడ శ్రీను, గంగరాజు మరియు ఇతర స్థానిక నాయకులు, విలేకరుల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

నేడు బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-రాజాం : రాజాం శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7 వ తేదీ ఆదివారం బ్రాహ్మణ బంధువుల ఆత్మీయ సమ్మేళనం జరుగునని సంఘం ప్రతినిధులు రంప జగదీశ్వరరావు శర్మ, కొల్లూరు తిరుమలేశ్వరరావు, కాగుపాటి మధు. కెవిఎస్ కెజె శర్మ తెలిపారు. ఆదివారం ఉదయం 9 గంటల నుండి డోలపేట లోని పొనుగుటిపలస జంక్షన్ వద్ద ఉన్న పొట్నా చిట్టిబాబు తోటలో ఆత్మీయ సమ్మేళనం (పిక్నిక్) జరుగునని తెలిపారు. బ్రాహ్మణ బంధువులందరూ హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

అంబేద్కర్ కు ఘననివాళులు అర్పించిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: డా.. బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజాం నియోజకవర్గం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ శనివారం రాజాం అంబేద్కర్ జంక్షన్ లో గల డా ..బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రజాస్వామ్య స్ఫూర్తిని విశ్వవ్యాపితం చేసిన మహోన్నత కీర్తి శిఖరం, అంబేద్కర్ అని అన్నారు.సమాజంలోని అసమానతలను తొలగించేలా చట్టాలను రాజ్యాంగంలో పొందు పరిచిన మహామేధావి అని పేర్కొన్నారు.రాజ్యాంగమంటే కేవలం ప్రభుత్వ విధివిధానాలు. శాసనసభల రూపకల్పనమాత్రమే కాదు, కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించాలన్నది ఆయన ప్రధానాశయం అని అన్నారు.బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని క ృషి చేసిన సమసమాజ స్వాప్నికుడు భారతరత్న డా..బీ ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.సారధిలో గల జీఎంఆర్ విఎఫ్ ఆధ్వర్యంలో టాయిలెట్స్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నంది సూర్య ప్రకాశరావు, గురవాణ నారాయణ రావు,కిమిడి అశోక్ కుమార్,దుప్పలపూడి శ్రీను, దూబ ధర్మారావు,లచ్చుభుక్త క ృష?మూర్తి, జయరాం, కోటగిరి నారాయణరావు, శ్రీను, సమతం శ్రీను, ముగడ శ్రీను,లచ్చుభుక్త క ృష?మూర్తి ,వంగా వెంకటరావు,మరిపి జగన్ మోహన్,జరజాన నీలయ్య,పి సత్యంనాయుడు, కిరణ్ రమణ, చిట్టి తదితర కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

స్వీయ సంరక్షణ, భావోద్వేగ నియంత్రణపై విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్వీయ సంరక్షణ భావాద్వేగ నియంత్రణపై శనివారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం ఒక రోజు వర్క్ షాప్, ఓరియెంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రోజువారి జీవితం లో ఎదుర్కొనే భావోద్వేగ సమస్యలు, ఒత్తిడి సంబంధిత సమస్యలు, వాటిని ఎదుర్కోవడానికి అవసరమైన స్థైర్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నేషనల్ మెడికల్ కమిషన్, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ, విజయవాడ సహకారంతో నిర్వహించారు . ఈ సందర్భంగా ఈ ఏ ఎస్ ఈ సంస్థ నుండి వచ్చిన మోటివేషనల్ స్పీకర్ నెల్సన్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం భావోద్వేగ మానసిక సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించాలని, ముఖ్యంగా ఒత్తిడి, ఆత్మహత్య ఆలోచనలు , రోజువారి సవాళ్లను ఎదుర్కొనే అభివ ృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. వైద్య విద్యార్థులు ఇంటరాక్టివ్ విధానంలో జరిగిన ఈ సెషన్ విద్యార్థులకు తమ భావాలు, సమస్యలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి అవకాశం కల్పించింది. ఈ కార్యక్రమాన్ని వైస్ ప్రిన్సిపల్ డా.సునీత , సైకియాట్రి విభాగం వారు సమన్వయం చేశారు. సర్వజన ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. అల్లు పద్మజ మాట్లాడుతూ, "ఇలాంటి ఓరియెంటేషన్ కార్యక్రమాలు యువ వైద్య విద్యార్థులకు చాలా ఉపయోగకరమైనవని, ఇవి వారి రోజువారీ జీవితం లో ఎదురయ్యే ఒత్తిడిని ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందిస్తాయిన్నారు.

రిజనులకు రగ్గులు, పళ్ళు పంపిణీ చేసిన స్నేహ స్వచ్ఛంధ సేవా సంస్థ



విశాలాంధ్ర- శృంగవరపు కోట(రూరల్) : మండల పరిధిలో గల గుడిలోవ గిరిజనులకు స్నేహ స్వఛ్ఛేద సేవా సంస్థ సభ్యులు గుడిలోవ గిరిజన ప్రాంత ప్రజలకు సంస్థ అధ్యక్షులు ఏఎస్ వెంకటరావు అధ్యక్షతన శనివారం రగ్గులు, పళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్నేహ స్వఛ్ఛేద సేవా సంస్థలతో పాటు కొట్టాం హైస్కూల్ హెచ్ఎం పి.వి.రాంకుమార్ ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు బుగత వెంకటేశ్వరరావు, కార్యదర్శి మంథా సుబ్బారావు, కోశాధికారి గణేష్, సంస్థ సభ్యులు వి.మురళి, యం.ప్రకాష్, ఐ.తిరుపతిరావు, బి.అప్పలరాజు, ఆర్.అప్పారావు, శంకర్రావు, కె.వి.ఆర్.రాజు, కె.శ్రీనివాసరావు, తేజ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అబాకస్ పోటీల్లో గోదావరి దేవి ప్రతిభ

విశాలాంధ్ర-గరివిడి : జిల్లాస్థాయి అబాకస్ పోటీల్లో గోదావరి దేవి సరాఫ్ సీనియర్ సెకండరీ స్కూల్ విద్యార్థులు మెరిసి ప్రతిభ చాటారు. 27 పాఠశాలల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో గోదావరి దేవి సరాఫ్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానాల్లో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపిక అవ్వడం పాఠశాల గర్వకారణంగా నిలిచింది. ఈ పోటీల్లో 5వ తరగతి విద్యార్థి తనూజ, 3వ తరగతి విద్యార్థులు భేసజ్, తన్వి జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. అలాగే నితీష్ కన్సోలేషన్ బహుమతి సాధించాడు. విజయం సాధించిన విద్యార్థులను సెక్రటరీ బలిజేపల్లి రవి అభినందిస్తూ, అబాకస్ ట్రైనింగ్ అందించిన ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్రస్థాయిలో కూడా మెరిసి మరిన్ని బహుమతులు సాధించాలని ఆకాంక్షించారు.

రాజ్యాంగ పరిరక్షణ పరిరక్షణే అంబేద్కర్ కు ఘననివాళి

డి.బి.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం దళిత బహుజన శ్రామిక యూనియన్ ఆధ్వర్యం లో డా.అంబేద్కర్ 69వ వర్ధంతి సమావేశాలు గుంకలాం, విజయనగరం జిల్లా డి బి ఎస్ యు కార్యాలయంలో బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సభలను సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అంతరం దళిత బహుజన శ్రామిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి చిట్టిబాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ పరిరక్షణే అంబేద్కర్ కు ఘన నివాళి అని అన్నారు. భారత రాజ్యాంగం వచ్చి 75 ఏళ్ళు కావస్తున్నా రాజ్యాంగంలో చెప్పబడిన స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాత ృత్వం, ప్రజాస్వామ్యం, లౌకికవాదం, పరిపూర?ంగా అమలు కావడం లేదని, కుల మత లింగ పరమైన వివక్షతలు నేటికీ కొనసాగుతున్నాయని, 75 ఏళ్ల స్వతంత్ర భారతంలో పేదరికం అసమానతలు ఇంకా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక హక్కులు భారత పౌరులు అనుభవిం చడంలో ఇంకా

అనేక అవరోధాలను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో భారత రాజ్యాంగంలో విలువలను కాపాడుకోవడం, అంబేద్కర్ ఆశయ సాధనలో భారత రాజ్యాంగం పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండడం ప్రాథమిక అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన శ్రామిక జిల్లా కార్యదర్శి ఎం పి రాజు కోరుకొండ వరలక్ష్మి నకిడాపు పైడ్రాజు ఈశ్వరరావు తదితరులు పాల్గొనగా , గుంకలాం గ్రామంలో జరిగిన వర్ధంతి సభలో ఎస్సీ ఎస్టీ జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు ఎం.సూర్యచంద్ర, దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళు లర్పించిన డా.తలే రాజేష్

విశాలాంధ్ర-రాజాం: రాజాం టౌన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన భారత రాజ్యాంగ నిర్మాత అట్టడుగు వర్గాల భాగ్య విధాత యావత్ జాతి నిత్య స్ఫూర్తి ప్రధాత భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఘన నివాళు లర్పించిన రాజాం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ తలే రాజేష్ ఈ కార్యక్రమంలో టౌన్ కన్వీనర్ పాలవలస శ్రీనివాసరావు, రాజాం మండల అధ్యక్షులు రాజుగోపాలునాయుడు ,జడ్పీటీసీ బండి నరసింహులు, సర్పంచులు వావిలిపల్లి రమణ రావు, కోనాడ అప్పారావు, యాద్ల రామక ృష?, ఆసపు సూర్యం, శేషపు వేణుగోపాల్ నాయుడు, మూడడ్ల తిరుపతి బగ్గు హరినాథ్, ముగడ రవి, లావేటి మనోజ్, గుండా అసిరినాయుడు, ఇనుములు సత్యనారాయణ ,రాజాం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...